Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 02 | సంచిక : 84 | ఆదివారం | నవంబర్ 8, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 84 | Sunday | 8 November 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్




- ప్రపంచ మార్కెట్లతో ఏపీ పరిశ్రమల అనుసంధానమే లక్ష్యంగా...
- 59 దేశాల ప్రాతినిధ్యం... 15 మంది విదేశీ మంత్రుల భాగస్వామ్యం
- వాణిజ్యం నుంచి క్వాంటం టెక్నాలజీ వరకు... ఆరు కీలక రంగాలపై చర్చలు
- సీఐఐ సమ్మిట్-2026 ఏర్పాట్లపై సీఎం సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :
ప్రపంచ పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యం, సాంకేతిక భాగస్వామ్యాలకు ఆంధ్రప్రదేశ్‌ను కీలక కేంద్రంగా నిలిపే లక్ష్యంతో నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్--2026ను ప్రభుత్వం నిర్వహించనుంది. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' థీమ్‌తో రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సుకు సుమారు 59 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు కలిపి సుమారు 1,250 మంది ఈ సదస్సులో భాగస్వాములు కానున్నారు.

ఈనెల 12, 13వ తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్--2026 నిర్వహణ ఏర్పాట్లు, చర్చించాల్సిన అంశాలు, ప్రతిపాదిత డిక్లరేషన్లపై అధికారులు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతో క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

సదుపాయాలు..నాలెడ్జ్ ఏపీ అనుకూలతలు : సమీక్షలో సీఎం మాట్లాడుతూ..."విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానిస్తూ చర్చలను వ్యాపార, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా సమ్మిట్ నిర్వహించాలి. ప్రపంచ మార్కెట్లతో రాష్ట్ర పరిశ్రమలను అనుసంధానించడం, ఎంఎస్ఎంఈలకు కొత్త వ్యాపార పరిచయాలు కల్పించడం ప్రధాన లక్ష్యం కావాలి. సాంకేతిక సహకారాన్ని విస్తరించడం, యువత నైపుణ్యాలకు అంతర్జాతీయ అవకాశాలను పరిచయం చేయడం వంటి అంశాల్లో ఏపీ ప్రాధాన్యం పెంచేలా సదస్సు ఉండాలి. ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక

పేజీ 2 లో



ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. నరకాసురుని చెర నుంచి లోకానికి విముక్తితో..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అంతా దీపావళి పండుగ జరుపుకుంటాం. ఈ దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలి. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలి. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షిస్తున్నాను. - మిగతా 2లో..



ప్రజాతీర్పుతోనైనా జగన్ కళ్లు తెరవాలి..

- ప్రజలు అభివృద్ధి వైపు ఉన్నారని పరిషత్ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయిలి
- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీకి మరోసారి ఎదురుదెబ్బ
- ఓటమిని అంగీకరించలేక విమర్శలు చేయడం జగన్ రాజకీయ వైఖరికి నిదర్శనం
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు
- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,బనగానపల్లి : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు సాధిస్తున్న విజయాలు ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఎటువైపు ఉన్నారో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, ముఖ్యంగా వైసీపీకి బలమైన ప్రాంతాలుగా చెప్పుకునే రాయలసీమలో సైతం కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని తెలిపారు.ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన కోరుకుంటున్నారని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు.

2 లో



"ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం"

ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి :శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ధన త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం పాత యాగశాలలో శాస్త్రోక్తంగా "శ్రీ మహాలక్ష్మి యాగం"

2 లో

ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ కౌంటింగ్

- కౌంటింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు - అధికారుల పనితీరుపై కమిషనర్ ప్రశంసలు
- పంచాయతీ, పెండింగ్‌లో ఉన్న 23 మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణపై త్వరలో నిర్ణయం
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ కౌంటింగ్ ప్రక్రియను సాయంత్రంలోగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు
- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ : శనివారం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ సందర్శించి పరిశీలించారు.

2 లో

పర్యావరణ పరిరక్షణ మన ఇంటి నుంచే ప్రారంభం

కావాలి..

- పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే.
- ఘనంగా ముగిసిన 'బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు-2026
- మంగళగిరి ఎకో పార్కులో ముగింపు సభ



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :
పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆ మార్పు ముందుగా మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే పిలుపునిచ్చారు. లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్, అటవీ, పర్యావరణ శాఖ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు "ఒక వారం.. ఏడు ఆచరణలు.. ఒకే భూగోళం" అనే నినాదంతో నిర్వహించిన 'బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు--2026' ముగింపు కార్యక్రమం శనివారం మంగళగిరి ఎకో పార్కులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యావరణ,అటవీ శాఖ, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ.. బ్రిక్స్ దేశాల భాగస్వామ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ ఒక వాలంటీర్‌గా మారాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంట్లోనూ ఘన వ్యర్థాలను వేరు చేయడం (సెగ్రిగేషన్) అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆ మార్పును ముందుగా మన కుటుంబం, స్నేహితులకు విస్తరింపజేయాలని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

స్వతంత్ర అభ్యర్థిగా వినీష్ ఘన విజయం!

- మేకవానిపాలెం ఎంపీటీసీ ఫలితం మండలం లో హాట్ టాపిక్.
- 2 వేల ఓట్లతో విజయదుందుభి..
- టీడీపీ రెబల్ అభ్యర్థి సత్తా



కృష్ణాజిల్లా ప్రజా భూమి బ్యూరో :
మచిలీపట్నం మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో మేకవానిపాలెం ఎంపీటీసీ స్థానం ప్రత్యేకంగా ప్రజల దృష్టిని ఆకర్షించింది. తెలుగుదేశం పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వాలిశెట్టి వినీష్ పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి పోటీ చేస్తున్నారనే కారణంతో టీడీపీ నాయకత్వం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది.

అయినప్పటికీ వెనక్కి తగ్గని వాలిశెట్టి వినీష్ ప్రజల్లో తనకున్న పరిచయాలు, కుటుంబానికి ఉన్న రాజకీయ నేపథ్యాన్ని నమ్ముకుని స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. గతంలో మచిలీపట్నం నార్త్ మండలంలో వాలిశెట్టి కుటుంబానికి ప్రజల్లో మంచి పట్టు ఉంది. ఆయన తాత వాలిశెట్టి నాంచారయ్య గతంలో రెండు పర్యాయాలు మండల పరిషత్ ప్రాదేశిక ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

పేజీ 2 లో...



ప్రజాభూమి
ఆదివారం, నవంబర్ 8, 2026

విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి

రాయితీల చెల్లింపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలు ప్రపంచ వ్యాప్తం కావాలి. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమీకండక్టర్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. అత్యుత్తమ పాలసీలు, సమర్థులైన నిపుణులు, మౌలిక సదుపాయాలు, నాలెడ్జ్, బలమైన నాయకత్వం వంటి అనుకూలతలు ఉన్న రాష్ట్రం ఏపీ ఒక్కటే. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరమనే విషయం పారిశ్రామిక వేత్తలకు తెలియాలి" అని సీఎం సూచించారు.

ఆరు ప్రధాన రంగాలపై చర్చ :

విశాఖలో జరిగే సీఐఐ సమ్మిట్ ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి రానుంది. వ్యాపార



సంస్థల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించేందుకు 400 బిజినెస్ టు బిజినెస్ సమావేశాలు, ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపులకు బిజినెస్ టు గవర్నమెంట్ సమావేశాలు జరగనున్నాయి. సింగపూర్ నేపాల్, కంబోడియా, మయన్మార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కెనడా, స్లోవాక్ రిపబ్లిక్, మారిషస్, మొజాంబిక్, ఈజిప్ట్, అల్జీరియా, టాంజానియా, గ్వాటెమాలా వంటి పలు దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. అదేవిధంగా వివిధ దేశాల రాయబారులు, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమానికి చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. అయితే ఈ సమ్మిట్‌లో వాణిజ్యం నుంచి క్వాంటం వరకు ఆరు ప్రధాన రంగాలపై చర్చించేలా ఉండాలని సీఎం ఆదేశించారు. వాణిజ్యం -- పెట్టుబడులు -- గ్లోబల్ వాల్యూ చైన్స్, ట్రస్ట్--జియో ఎకనమిక్స్-- గ్లోబల్ కో ఆపరేషన్, వ్యవసాయం--ఆహార భద్రత--జీవ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, ప్రతిభ--నైపుణ్యాలు-- అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, సాంకేతికత--ఆవిష్కరణలు--భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి... అనే ఈ ఆరు ప్రధానాంశాలపై చర్చించనున్నారు. ఈ సమీక్షకు అధికారులు, ఇతర సిఐఐ ప్రతినిధులు హాజరయ్యారు.

సంపాదకీయం



మణిపూర్ మంటలు!

మణిపూర్ మండుతూనే ఉంది. హత్యలు జరుగుతూనే వున్నాయి. ఈ హత్యలతో మణిపూర్ అల్లర్లను జాతుల మధ్య ద్వేషాలుగా చిత్రించాలన్నది పాలకవర్గ పన్నాగం. కాశ్మీరీలకు భూమి హక్కునిచ్చిన రాజ్యాంగ అధికరణలు 370, 35(ఎ) రద్దు చేసి...కాశ్మీర్ భూములను కార్పొరేట్లకిచ్చారు. లక్షద్వీప్ కేంద్ర పాలనాధికారి చేసిన రాజ్యాంగబాహ్య చట్టాలు, సంస్కరణలతో ప్రకృతి సంపద, సముద్ర తీరాలు, నిర్జన ద్వీపాలను కార్పొరేట్లకు పంచారు. ఈ పాలకవర్గ బహుళజాతి సంస్థల పక్షపాతమే మణిపూర్ మంటలకు కారణం. కొండల్లో నివసించే కుకీలు, నాగాలు... మెయితీలుండే మణిపూర్ లోయలో పిల్లలను చదివిస్తారు. చిన్న చితక పనులతో అద్దె ఇళ్ళలో బతుకుతారు. సంఘ్ పరివార్ దాడులతో పిల్లల చదువు, పెద్దల బతుకుదెరువు పోయాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే శాంతిభద్రతలు, జీవన ప్రమాణాలు పెంచుతామని, మెయితీలకు ఎస్.టి హోదా ఇస్తామని మోడీ ప్రచారం చేశారు. రాజ్యాంగ విరుద్ధ వాగ్దానాలతో దోచుకున్న సీట్లతో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పర్చారు. అభివృద్ధి నిధుల్లో 80 శాతం మెయితీలకు, 20 శాతం గిరిజనులకు ఇచ్చారు. మెయితీలకు ఎస్టీ హోదా ఇమ్మని మణిపూర్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధ తీర్పునిచ్చింది. ఇది అధర్మ తీర్పని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఎస్టీ హోదా కోసం మెయితీలు ఉద్యమించారు. వారి తీవ్రవాద సంస్థలు, సంఘ్ పరివార్ వత్తాసు పలికాయి. తమ రక్షణ పోతుందన్న భయంతో క్రైస్తవ కుకి-జో గిరిజనులు దీనికి నిరసన తెలిపారు. వీరితో నాగాలు కూడా స్వరం కలిపారు. వీరిని అడ్డుకునేందుకు మెయితీలు హింసకు పాల్పడ్డారు. కుకీలు నివసించే మణిపూర్ పర్వత ప్రాంతాల్లో బొగ్గు, చమురు, వజ్రాల నిధులున్నాయి. వాటిని తమ కార్పొరేట్లకు దోచిపెట్టాలని బిజెపి పథకం. రక్షిత, వన్యప్రాణ అభయారణ్య అడవులన్న సాకుతో కుకీల భూములను ఆక్రమించారు. వారిని తరిమేశారు. నల్ల మందు పండిస్తున్నారన్న సాకుతో కుకీల తోటలను ధ్వంసం చేశారు. ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, జాతుల వైషమ్యాలు కుకీలను నల్లమందు పంట వైపునకు, గిరిజన స్త్రీలను వ్యభిచారానికి నెట్టాయి. ఈ సమస్యలను పాలకులు పరిష్కరిస్తే కుకీలు నల్లమందు జోలికి పోరు. ఎయిడ్స్ వ్యాధి తగ్గుతుంది. క్రైస్తవాన్ని ఆపడానికి జాతీయ పౌరసత్వ, జనాభా జాబితాలను తయారు చేయమని, 1951 జనాభా ప్రకారం పౌరసత్వాన్ని సవరించమని సంఘ్ పరివార్ గొడవ చేసింది. 1961 జనాభా ప్రకారం పౌరసత్వాన్ని సవరిస్తే 80 శాతం, 1951 ఆధారంగా సవరిస్తే 95 శాతం కుకీలు, నాగాలు పౌరసత్వం కోల్పోయి రాష్ట్రాన్ని వదలాలి. అల్లర్లలో 6 వేల ఆయుధాలు చోరీ అయ్యాయి. పోయింది వెయ్యేనని, 200 రికవరీ చేశామని ముఖ్యమంత్రి అన్నారు. అల్లర్లు జరిగిన చురాచందపూర్ లోనే కాక అనేక చోట్ల రాష్ట్ర రక్షణ దళాల భాండాగారాల నుంచే చోరీలు జరిగాయి. ఒక్కటీ పట్టుబడలేదు. పాలకుల, అధికారుల మద్దతుతో సంఘ్ పరివార్, మెయితీ సంస్థలకు ఈ ఆయుధాలు చేరాయి. కుకీలవి 20 వేల ఇళ్ళు, 200 చర్చిలు, 17 గుళ్ళు, 124 గ్రామాలు, వారి ఆస్తులు, వాహనాలు బుగ్గయ్యాయి. మహిళలు, క్రీడాకారులు, కళాకారులు, మేధావులు మణిపూర్ అల్లర్లను నిరసించారు. కేంద్రం జోక్యం చేసుకొని, దమనకాండను ఆపాలని కోరుతూ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ, 550 మంది పౌరసమాజ బాధ్యులు లేఖలు రాశారు. కాని రాష్ట్రపతిగాని, ?ప్రధానిగాని పట్టించుకోలేదు. వందల మంది మహిళల మానప్రాణాలు పోయాయి. ఇంత జరిగినా సర్వసైన్యాధిపతి ముర్ము మౌనంగా ఉన్నారు. దేశ ప్రతిష్ట, లౌకికత్వం, మానవత్వాల రక్షణకుగాను ప్రభుత్వాధిపతికి సూచనలివ్వడం దేశాధిపతి బాధ్యత. భారతీయుల ప్రతినిధిగా, భారత ప్రభుత్వ అధినేతగా మణిపూర్ మంటలను, దేశవ్యాపిత నిరసనలను ప్రధాని పరిష్కరించాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తూ దేశాన్ని బలిచేయరాదు.

పర్యావరణ పరిరక్షణ మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి..

» రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు.

» పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 660 మండలాల్లో 'స్వచ్ఛ రథాలు' ఏర్పాటు చేసి పొడి వ్యర్థాల సేకరణ చేపడుతున్నామని తెలిపారు.

» ప్రతి కిలో ప్లాస్టిక్ వ్యర్థాలకు 20 రూపాయల విలువైన నిత్యావసరాలను 'గ్రీన్ షాప్స్' ద్వారా అందించే విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

» 'వేస్ట్ టు వెల్త్' విధానంలో భాగంగా ఘన వ్యర్థాల నుంచి వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు) తయారు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు అందిస్తున్నామని వివరించారు.

» విద్యార్థుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ఏపీపీసీబీ ద్వారా పాఠశాలలకు స్టీల్ వాటర్ బాటిళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



రోజువారీ జీవితంలో చేసుకునే చిన్న చిన్న అలవాట్లే ప్రకృతిని కాపాడతాయి...

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య

పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద పెద్ద పనులే చేయనక్కర్లేదని, రోజువారీ జీవితంలో చేసుకునే చిన్న చిన్న అలవాట్లే ప్రకృతిని కాపాడతాయని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య స్పష్టం చేశారు. ప్రతీ రోజు మనం బ్రష్ చేసుకునే సమయంలో అనవసరంగా కుళాయి నీటిని వృథా చేయకుండా ఆదా చేయాలని, బజారుకు వెళ్లేటప్పుడు గుడ్డ లేదా జూట్ బ్యాగులు వెంట తీసుకెళ్లి ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా తిరస్కరించాలని కోరారు. అలాగే వేడుకలు, ఫంక్షన్లలో అవసరమైనంత వరకే ఆహారాన్ని తీసుకుంటూ ఆహార పదార్థాలను వృథాగా పారబోయకూడదని పిలుపు నిచ్చారు. గదుల నుండి బయటకు వచ్చేటప్పుడు ఫ్యాన్లు, లైట్లను స్విచ్ ఆఫ్ చేసి విద్యుత్‌ను ఆదా చేయాలని సూచించారు. బోర్డు తరఫున వివిధ సంస్థల సమన్వయంతో దాదాపు నాలుగు వేల కార్యక్రమాలు నిర్వహించగా, రెండు లక్షల మంది భాగస్వాములయ్యారని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణకై తీసుకున్న ప్రతిజ్ఞను మాటలకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో ఆచరణలో పెట్టాలని చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య పిలుపునిచ్చారు.

ఫ్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్), హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ డాక్టర్ పి.వి. చలపతిరావు స్వాగతోపన్యాసం చేస్తూ : పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం వారోత్సవాలతో ముగిసిపోయేది కాదని, అది ప్రతి ఒక్కరి నిత్య జీవనశైలిగా మారాలని అన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యమని, అలాగే 2028 నాటికి 80 శాతం గ్రామాలు, పట్టణ స్థానిక సంస్థల్లో 'మిషన్ లైఫ్' అమలు పరచనున్నట్లు తెలిపారు. ఆహారపు అలవాట్లు మొదలుకొని భవన నిర్మాణాల వరకు ప్రతి విషయంలోనూ ప్రకృతి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెలగాలని సూచించారు. వ్యర్థాలను తగ్గించడం, వాటిని పునర్వినియోగించడం ద్వారా కాలుష్య రహిత వాతావరణాన్ని నిర్మించవచ్చన్నారు.

ఈ వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించిన స్టేట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మహమ్మద్ దివాన్ మొహిద్దీన్ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం పర్యావరణహిత జీవనశైలిని పాటిస్తామని విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే సందర్శించారు.

కార్యక్రమంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు బి.ఎన్.ఎన్.మూర్తి, రేవతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ శరవణన్, స్టేట్ విజిలెన్స్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్లు ధర్మ రక్షిత, శ్రీ సాయి, వివిధ స్థాయి అటవీ శాఖ అధికారులతో పాటు

ప్రజాతీర్పుతోనైనా జగన్ కళ్లు తెరవాలి..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని వెల్లడించారు.వైసీపీ అధినేత జగన్ ఇప్పటికైనా ప్రజాతీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన తీర్పును విశ్లేషించుకోకుండా, ఓటమిని అంగీకరించలేక జగన్ అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం వైపు ఉన్నారనే వాస్తవాన్ని ఇప్పటికైనా గుర్తించాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పనిచేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే విధంగా తమ మద్దతు తెలియజేస్తారని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజల ఆదరణ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

"ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం"

అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లోక క్షేమాన్ని, సర్వజనుల ఆయురారోగ్య ఐశ్వర్యాలను కాంక్షిస్తూ దేవస్థానం తరఫున నిర్వహించిన ఈ విశేష యాగ క్రతువు ఆలయ స్థానాచార్యుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో సాగింది. యాగం పరిసమాప్తి సంద ర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారివి.కె. శీనానాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. అనంతరం వేద పండితులు వారికి వేదోక్తంగా దివ్య ఆశీర్వచనాలు పలికి, శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ దివ్య యాగ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనివాసరావు, రాఘవరాజు, కళావతి, ప్రత్యేక ఆహ్వానితులు రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



వైద్య ప్రవేశ పరీక్ష ఫలితాలలో కదిరి యువకుడి సత్తా

?ఆల్ ఇండియా వైద్య ప్రవేశ పరీక్షలో కదిరి పట్టణానికి చెందిన వై. వికాష్ రెడ్డి 453 ర్యాంక్ తో సత్తా చాటారు. ?జాతీయ స్థాయి వైద్య విద్యా ప్రవేశ పరీక్ష ఫలితాలలో కదిరి పట్టణానికి చెందిన వై. వికాష్ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచారు. స్థానిక ఎన్జీఓ కాలనీకి చెందిన ఆయన, జాతీయ స్థాయిలో 453వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు .డాక్టర్ వికాష్ రెడ్డి వైద్య ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చడంతో ఆయన తల్లిదండ్రులు వి. వింధ్య రాణి వై.వి. సుబ్బారెడ్డి కుమారుడి కష్టానికి తగిన ఫలితం దక్కిందనీ ఆనందం వ్యక్తం చేశారు. . భవిష్యత్తులో వికాష్ రెడ్డి ఉన్నత చదువులు చదివి, సమాజానికి సేవలందిస్తూ ఒక మంచి వైద్యుడిగా ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాష్ రెడ్డికి కాలనీ ప్రజలు, బంధువులు, మిత్రులు అభినందనలు తెలిపారు.



స్వతంత్ర అభ్యర్థిగా విమనీష్ ఘన విజయం!

ఆయన అనంతరం వాలిశెట్టి బాబు, ఆయన సతీమణి మేకవానిపాలెం గ్రామ సర్పంచిగా పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొందారు.ప్రస్తుతం వాలిశెట్టి కుటుంబంలో మూడో తరానికి చెందిన విమినేష్ కూడా తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కుటుంబానికి ఉన్న రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు సాగారు. కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో తలపడిన ఆయన చివరకు ప్రత్యర్థులను అధిగమించి సుమారు 2 వేల ఓట్లు సాధించి విజయం అందుకున్నారు.

స్వతంత్ర అభ్యర్థి విమనీష్ కు 2021 ఓట్లు సాధించగా జనసేన అభ్యర్థికి 438,వైసిపి అభ్యర్థికి 430 ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి విమనీష్ 1,583 ఓట్లతో అత్యధిక మెజారిటీని సాధించారు.పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైనప్పటికీ ప్రజల మద్దతుతో



విజయం సాధించడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్ణయానికి భిన్నంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి గెలుపొందడం మేకవానిపాలెం ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది. పార్టీ అండదండలు లేకున్నా ప్రజల్లో తనకున్న ఆదరణను ఓట్ల రూపంలోకి మలుచుకోవడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించింది. మచిలీపట్నం మండల ఎంపీటీసీ ఫలితాల్లో మేకవానిపాలెం స్థానం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వాలిశెట్టి విమినేష్ విజయం ఆయన అనుచరులు, అభిమానుల్లో ఆనందోత్సాహాలు నింపింది.

ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

మనం వెలిగించే ప్రతి దీపం మన ఇంటికే కాకుండా సమాజానికీ వెలుగునివ్వాలి. సాటివారి జీవితాల్లో సంతోషాన్ని నింపడం కూడా పండుగలో భాగం కావాలి. మన పండుగలు ఇచ్చే సందేశాన్ని అర్థం చేసుకుని పరస్పర సహకారంతో, ఐకమత్యంతో మనమంతా ముందుకు సాగాలి అని కోరుకుంటూ అందరికీ దీపాల పండుగ సందర్భంగా శుభాకాంక్షలు

ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ కౌంటింగ్

ముందుగా పెదకాకాని, ఫిరంగిపురం మండలాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులు, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. కౌంటింగ్ ఏజెంట్లతో మాట్లాడి లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో మీడియాతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని తెలిపారు. గుంటూరు జిల్లాలోని 13 మండలాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. నిబంధనల ప్రకారం తొలుత పోస్టల్ బ్యాలెట్లను తెరిచి లెక్కింపు చేపట్టినట్లు వివరించారు.కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజీలు, వీడియో రికార్డులను 60 రోజుల పాటు భద్రపరుస్తున్నామని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధిత జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.పల్నాడు జిల్లా కంకణాలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తమ సమస్యలను తెలియజేస్తూ అందించిన వినతులపై కమిషనర్ స్పందించారు. గ్రామస్థాయిలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధిత జిల్లా కలెక్టర్ తగిన విధంగా స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 23 మున్సిపాలిటీలతో పాటు దాదాపు 13 వేల గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహణ అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని, వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న మున్సిపాలిటీల ఎన్నికల అంశాన్ని కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను మధ్యాహ్నం 4 గంటలలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని, మొత్తం కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రంలోగా పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో పాటు జాయింట్ డైరెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, రిటర్నింగ్ అధికారులు హిమశైలజ, మయూరి, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
ఆదివారం, నవంబర్ 08, 2026

మచిలీపట్నం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

❖ ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
❖ మచిలీపట్నం మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల అభినందన సభలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం వేడుక కన్వెన్షన్ హాల్‌లో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులు, విజయం సాధించిన కార్పొరేటర్లతో అభినందన సభ నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మచిలీపట్నం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఒక కూలీలా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. మచిలీపట్నంలో మునుపెన్నడూ లేని విధంగా కూటమి అభ్యర్థులకు ప్రజలు భారీ మెజారిటీ అందించడం, వైసీపీ వైపు ప్రజలు మొగ్గు చూపడం లేదనే విషయాన్ని మరోసారి స్పష్టం చేసిందన్నారు. ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం సంతోషకరమన్నారు.గెలుపుతో బాధ్యత మరింత పెరిగిందని, 60 డివిజన్లలో ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు.

పదవులు వచ్చాయనే అహంకారం లేకుండా అందరినీ కలుపుకొని మచిలీపట్నం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మహిళలకు కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పెద్దపీట వేసిందని, అభ్యర్థులు పడిన కష్టానికి ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ విజయమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరూ ఎలాంటి తప్పులకు తావివ్వకుండా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వాటిని ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మచిలీపట్నం మేయర్‌గా ఎన్నికైన అబ్దుల్ అబిదా, బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, జనసేన నాయకులు బండి రామకృష్ణతో పాటు కూటమి విజయం సాధించిన కార్పొరేటర్లు పాల్గొన్నారు.





కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఓట్ల లెక్కింపును పరిశీలించిన కలెక్టర్ డీకే బాలాజీ

కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి): రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు–2026లో భాగంగా కృష్ణా జిల్లాలో నిర్వహిస్తున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జిల్లాలోని పలు కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, లెక్కింపు నిర్వహణ, సిబ్బంది విధులు, ఎన్నికల నిబంధనల అమలును పరిశీలించారు. మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయం, అవనిగడ్డ డిగ్రీ జూనియర్ కళాశాల, మొవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఘంటసాల జడ్పీ హైస్కూల్, ఉయ్యూరులోని వీఆర్కేఎం పాఠశాల, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కౌంటింగ్ టేబుళ్ల వద్ద చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ, లెక్కింపు వివరాల నమోదు, భద్రతా చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిబంధనల ప్రకారం లెక్కింపు చేపట్టాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ, ప్రతి రౌండ్‌కు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో భద్రత, క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.





మచిలీపట్నం నార్త్ జడ్పీటీసీగా లంకె ఉషారాణి ఘనవిజయం

ఉషారాణి విజయంపై మంత్రి కొల్లు రవీంద్రకు ప్రత్యేక అభినందనలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:



మచిలీపట్నం నార్త్ జడ్పీటీసీగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లంకె ఉషారాణి ఘనవిజయం సాధించడం పట్ల బొడ్డు నాని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన లంకె హరికృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మచిలీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర నాయ కత్వం, నిరంతర కృషి, కార్యకర్తలకు అందించిన ప్రోత్సాహం కీలకంగా నిలిచా యని బొడ్డు నాని పేర్కొన్నారు. పార్టీ విజయపరంపరను కొనసాగించడంలో మంత్రి కొల్లు రవీంద్ర పాత్ర అభినందనీయమని అన్నారు.లంకె ఉషారాణి విజయం ప్రజలు కూటమి నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొంటూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లంకె ఉషారాణికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓటమి ఎరుగని మోకా రాజుకు మరో విజయం..

ఎంపీటీసీగా సతీమణి రాణి రాజు ఘన విజయం!

2014 నుంచి ఓటమి ఎరుగని నాయకుడిగా మోకా రాజు ప్రస్థానం.. సతీమణి విజయంతో కుటుంబంలో రెట్టింపు ఆనందం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి



పొలాటితిప్ప గ్రామంలో మోకా రాజు కుటుంబం రాజకీయంగా మరోసారి వార్తల్లో నిలిచింది. 2014 నుంచి నేటి వరకు ఎన్నికల్లో ఓటమి ఎరుగని నాయకుడిగా మోకా రాజు తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలతో సన్నిహిత సంబం ధాలు కొనసాగిస్తూ స్థానికంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.తాజాగా జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ఆయన సతీమణి మోకా రాణి రాజు విజయం సాధించడం విశేషంగా నిలిచింది. దీంతో ఒకవైపు సర్పంచ్‌గా మోకా రాజు, మరోవైపు ఎంపీటీసీగా ఆయన సతీమణి ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ విజయంతో పొలాటితిప్ప గ్రామంలో మోకా కుటుం బంలో ఆనందోత్సా హాలు వెల్లివిరిశాయి.ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం మోకా రాణి రాజును కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు బాణసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతించారు. పోలింగ్ కేంద్రం నుంచి విజయోత్సాహంతో ర్యాలీగా గ్రామానికి తీసుకెళ్లారు. బాణసంచా మోతలు, అభిమానుల నినాదాలు, ర్యాలీలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ప్రజలతో మమేకమవుతూ, అందరినీ కలుపుకుపోతూ సాగుతున్న మోకా రాజు రాజకీయ ప్రస్థానానికి తోడుగా ఇప్పుడు ఆయన సతీమణి కూడా ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడంతో పొలాటితిప్పలో మోకా కుటుంబం పేరు చర్చనీయాంశంగా మారింది.

పెదకళ్ళేపల్లి ఎంపీటీసీగా అరజా పవన్ కుమార్ విజయం

విజేతను సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



మోపిదేవి, ప్రజాభూమి ప్రతినిధి:
స్థానిక సంస్థల ఎన్నికల్లో మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి 1వ సెగ్మెంట్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా విజయం సాధించిన అరజా పవన్ కుమా ర్‌ను అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విజయం కోసం కృషి చేసిన పెదకళ్ళేపల్లి గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరజా నరేంద్రను కూడా పూలమాలతో సత్కరించి అభినందించారు. పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు పాల్గొని విజయం సాధించిన అరజా పవన్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాభూమి
ప్రతినిధి విజయవాడ





విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ పరిధిలోని పోతిన శ్రీనివాసరావు వీధి, వెంక టేశ్వర స్వా మి ఆలయం వెనుక భాగంలో మూడు రోజుల క్రితం కురిసి న భారీ వర్షాల కారణంగా కొండచరి యలు కొంతమేర విరిగిపడి రోడ్డుపై పడ టంతో పాదచారులు రాకపోకలు సాగించ డానికి తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను స్థానిక ప్రజలు అధికా రుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, నూతనంగా కార్పొరేటర్‌గా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి కుంచం శ్యామల దుర్గారావు మరియు డివిజన్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. వెంటనే స్పం దించిన కుంచం శ్యామల దుర్గారావు తన సొంత ఖర్చులతో కూలీలను ఏర్పాటు చేసి, పాదచారులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా రోడ్డుపై విరిగిపడిన కొండచరియలను తొలగించే పనులు చేపట్టారు.

దీంతో స్థానిక ప్రజలు ఎదు ర్కొం టున్న సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది.ఈ సందర్భంగా కుంచం శ్యామల దుర్గారావు మాట్లాడుతూ, ప్రమాణ స్వీకారం అనంతరం డివిజన్‌లోని కొండ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారుల సహకారంతో అవసరమైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు, యిది నాగేశ్వరరావు, బెవర రవికుమార్, కుంచం బాలకృష్ణ, పొట్టూరి శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మడుగులో జిల్లా పరిషత్ ప్రాంగణం!

❖ అడుగు తీసి అడుగు వేయాలంటే జారిపడే ప్రమాదం.. సిబ్బందికి తప్పని అవస్థలు! ❖ తుపాను ముప్పు తొలగినా వీడని మురుగు ముంపు ❖ ఐదు రోజులైనా కనిపించని జిల్లా పరిషత్ అధికారుల చొరవ! ❖ అస్తవ్యస్తంగా మురుగునీటి కాలువలు.. అడుగంటిన పారిశుద్ధ్య చర్యలు! ❖ దోమల దండయాత్రతో వ్యాధుల భయం.. పట్టించుకోని జిల్లా పరిషత్ యంత్రాంగం!



మచిలీపట్నం, రీజనల్ రిపోర్టర్, ప్రజాభూమి

మచిలీపట్నం జిల్లా పరిషత్ ప్రాంగణం మురుగు మడుగుగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారా? తుఫాను ముప్పు తొలగి ఐదు రోజులు దాటినా జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికీ మురుగుమయమైన నీరు మోకాలి లోతులో నిలిచి ఉండటంతో సిబ్బంది నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అడుగు తీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడతామో నన్న భయం వెంటాడుతోంది. ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన జిల్లా పరిషత్ కార్యాలయమే మురుగునీటిలో చిక్కుకుపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

ముంపు తొలగింపునకు చర్యలేవి?



జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ విభాగం ఇప్పటి వరకు ముంపు నీటిని తొల గించేందుకు అవస రమైన యంత్రాలను రంగం లోకి దించకపో వడం ఏమిటి? నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి మోటార్లతో తోడించేందుకు ఎందుకు చర్యలు చేపట్ట డం లేదు? కనీస పారిశు ద్ధ్య పనులు చేపట్టడం లోనూ జాప్యం ఎందుకు? విధులు నిర్వహించే సిబ్బందికి, చుట్టుపక్కల నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులకు లేదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.అంతేకాక జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఇటీవల పలు చెట్లు నేలకొరిగినా వాటిని పూర్తిస్థాయిలో తొలగించిన దాఖలాలు కనిపించడం లేదు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్న కనీస బాధ్యతను సైతం విస్మరించడంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దోమల బెడద.. వ్యాధుల భయం!


నిల్వ ఉన్న మురుగునీరు దోమల ఉత్పత్తికి నిలయంగా మారుతుండటంతో కార్యాలయ సిబ్బందితో పాటు సమీప అపార్ట్‌మెంట్ల వాసులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. గాంధీనగర్, జిల్లా పరిషత్ సమావేశ మందిరం పరిసరాలు సైతం ముంపు ప్రభావం నుంచి బయటపడలేదు. ఉదయపు నడకకు వచ్చే వారికి కూడా ఈ పరిస్థితి తీవ్ర ఇబ్బందిగా మారింది.కనీసం సున్నం, బ్లీచింగ్ పొడి చల్లడం, దోమల నివారణకు పొగమందు చల్లించడం వంటి చర్యలైనా ఎందుకు చేపట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య లోపం వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలితే బాధ్యత ఎవరిది? అని నిలదీస్తున్నారు.

కార్యాలయానికే దక్కని పరిశుభ్రత!

ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన జిల్లా పరిషత్ కార్యాలయమే సమస్యల వలయంలో చిక్కుకోవడం విస్మయం కలిగిస్తోంది. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో కళకళలాడాల్సిన ప్రాంగణం నేడు మురుగునీటితో కళావిహీనంగా మారింది. కార్యాలయంలోకి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా నీటిని దాటాల్సిన దుస్థితి నెలకొంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు నిల్వ నీటిలో చెత్తాచెదారం పేరుకుపోతుండటంతో పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది. వర్షాలు తగ్గినప్పటికీ నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడం మురుగునీటి కాలువల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తోంది. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది.

ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా?

ఒకవైపు జిల్లా పరిషత్ ప్రాంగణమంతా మురుగు ముంపు, మరోవైపు పారిశుద్ధ్య లోపంతో ప్రజలు రెండు రకాల సమస్యలతో సతమతమవుతున్నా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం విచారకరం. ఇప్పటికైనా జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాలు తక్షణమే స్పందించి ముంపు నీటిని తొలగించడంతో పాటు మురుగునీటి కాలువల వ్యవస్థను మెరుగుపరచాలి.జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రాంగణమంతటినీ స్వయంగా పరిశీలించి, సమస్య తీవ్రతను గుర్తించాలి. నిల్వ నీటిని పూర్తిగా తోడించి, నేల పల్లాలను సరిచేసి, అవసరమైన చోట్ల ప్రాంగణాన్ని మెరక చేయించాలి. నేలకొరిగిన చెట్లను తొలగించి, చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించాలి.



మళ్లీ వర్షం కురిసినా నీరు నిల్వ ఉండకుండా శాశ్వత ఏర్పాట్లు చేపట్టాలి.ప్రజల ఆరోగ్యం, సిబ్బంది భద్రత కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. జిల్లా పరిషత్ ప్రాంగణమే మురుగు మడుగుగా ఉంటే ప్రజలకు పరిశుభ్రమైన పాలన ఎలా అందుతుంది? ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా? లేక ప్రజలు, సిబ్బంది మురుగునీటిలోనే తమ అవస్థలను కొనసాగించాల్సిందేనా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 8 నవంబర్ 2026



దీపావళికి స్వాగతం పలికిన శ్రీ విజేత చిన్నారులు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

విద్యార్థులు అందరూ ఎకో ఫ్రెండ్లీ దీపావళి జరుపుకుని పర్యావరణాన్ని కాపాడాలని శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు దీపావళి పండుగను పురస్కరించుకుని దీపాకృతి లో ఒదిగి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దీపావళి పర్వదిన విశిష్టతని విద్యార్థులకు వివరించారు. ఎల్ కె జి యూ కె జి విద్యార్థుల తో ప్రత్యేక ఆక్టివిటీ ని నిర్వహించారు. కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సి.వి.రామన్ 138వ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

సి వి రామన్ 138 వ జయంతి వేడుకలు పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్ వి ఆర్ ఎమ్ మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో నందు ప్రముఖ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర వెంకట రామన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త సి.వి. రామన్ అని, ఆయన కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' భారతీయ విజ్ఞాన శాస్త్ర చరిత్రలో ఒక మైలురాయి అని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా ఆసక్తిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు మధుసూదన్, నందిని విద్యార్థులకు సి.వి. రామన్ జీవిత విశేషాలను, ఆయన శాస్త్రరంగానికి చేసిన సేవలను వివరించారు. విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి నందిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు పార్లమెంట్ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు

ప్రజాభూమి ఏలూరు



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని,ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి,అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ ప్రజల్లో ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని, పర్యావరణానికి హాని కలగకుండా, తగిన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ సూచించారు.

కార్తీక మాసానికి సర్వాంగ సుందరంగా మల్లికార్జున స్వామి ఆలయం

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



కార్తీక మాసం మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆగిరిపల్లి శోభనాచల గట్టుపై వెలసిన స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో కొండపై ఉన్న శివాలయానికి చేరుకునేందుకు ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో భక్తులు తమ వాహనాల్లోనే గట్టుపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకునే అవకాశం కలిగింది. మాస శివరాత్రి సందర్భంగా శనివారం ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకం, పంచామృత, ఫలరస అభిషేకాలు, స్నపన అలంకరణ, సహస్ర బిల్వార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సీహెచ్. సాయి మాట్లాడుతూ, కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు. ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తయినందున భక్తులు తమ సొంత వాహనాలపై కొండపైకి చేరుకుని ఆలయాలను సులభంగా దర్శించుకోవచ్చని తెలిపారు.

తుఫాను నష్టపరిహార జాబితాల ప్రదర్శన

- అభ్యంతరాల నమోదుకు అవకాశం
- కాజులూరు ఎఓ అశోక్

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు

కాజులూరు మండల పరిధిలోని 26 గ్రామాల్లో ఇటీవల సంభవించిన 'అర్నాబ్' తుఫాను కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతుల వివరాలతో కూడిన ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించినోట్లు కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలియజేశారు. రైతులు తమ వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సరిచూసుకోవాలని సూచించారు.



ప్రదర్శించిన జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు, తప్పులు లేదా పేర్లు నమోదు కాకపోతే, వాటిపై ఫిర్యాదులు చేసుకోవచ్చునని, ఈ అవకాశం నవంబర్ 7, నుంచి 9 వ తేదీలోపు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. సరిదిద్దుబాట్లు లేదా అభ్యంతరాలు ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో తమ గ్రామ రైతు సేవా కేంద్రంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ పేర్కొన్నారు.

అమలాపురం రూరల్
మండల ఎంపీటీసీ ఫలితాల వివరాలు

ప్రజాభూమి ప్రతినిధి, అమలాపురం రూరల్:

అమలాపురం రూరల్ మండలంలోని మొత్తం 25 ఎంపీటీసీ స్థానాలకు గాను ప్రస్తుతం అందిన 14 స్థానాల వివరాలు వెల్లడయ్యాయి.

ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు టీడీపీ 7 స్థానాలు, జనసేన 6 స్థానాలు (వీటిలో 2 స్థానాలు ఏకగ్రీవం), వైసీపీ 1 స్థానంలో విజయం సాధించాయి.

పార్టీల వారీగా ఫలితాలు (వెల్లడైన 14 స్థానాలకు):

టీడీపీ: 7 స్థానాలు, జనసేన: 6 స్థానాలు (2 ఏకగ్రీవాలు), వైసీపీ: 1 స్థానం

స్థానాల వారీగా పూర్తి వివరాలు:

బండారులంక – 1: టీడీపీ, బండారులంక – 2: టీడీపీ, బండారులంక – 3: టీడీపీ, కామనగరువు – 1: టీడీపీ, కామనగరువు – 2: టీడీపీ, ఈదరపల్లి – 1: జనసేన (ఏకగ్రీవం), ఈదరపల్లి – 2: టీడీపీ, ఇందుపల్లి: జనసేన, సాకుర్రు: జనసేన, బట్నవిల్లి: వైసీపీ, ఏ.వేమవరం: జనసేన, చిందాడగరువు: జనసేన, నడిపూడి: టీడీపీ, జనిపెల్ల: జనసేన (ఏకగ్రీవం)

కూటమి వైపే ప్రజాతీర్పు : మంత్రి సుభాష్

- ఈ విజయాలు రెట్టింపు బాధ్యతను పెంచాయి
- అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మద్దతు పలికారు
- సువర్ణ రామచంద్రపురంగా తీర్చిదిద్దుతా

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురంలో నిర్వహించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సందర్శించారు. కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల ఫలితాల సరళిపై అధికారులను, పార్టీ నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సాధిస్తున్న విజయాలు ఊహించనివని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగా ప్రజలు ఓట్లు వేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విజయాలు తమపై రెట్టింపు బాధ్యతను పెంచాయని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమన్వయంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యా యని అన్నారు. స్కానింగ్‌లో కూడా కనిపించని విధంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు దెబ్బ కొడతారన్న విషయాన్ని ఫలితాలు నిరూపించాయని వ్యాఖ్యానించారు.మూడు పార్టీల కలయికతో విభేదాలు వస్తాయని, ఆ విభేదాలను ఆసరాగా చేసుకుని రాజకీయ లబ్ధి పొందాలని భావించిన వైసీపీకి ఈ ఎన్నికల్లో నిరాశ ఎదురైందని విమర్శించారు. ఏకగ్రీవాలను అడ్డుకోవడంపై దృష్టి పెట్టిన జగన్ ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లలేకపోయారని అన్నారు. నిజం నిలకడగా తెలుస్తుందనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికలను ఎన్డీఏ



కూటమి సీరియస్‌గా తీసుకుని సమన్వయంతో ముందుకు వెళ్లిందని, ప్రజలు బలమైన ఆశీర్వాదాలు అందించారని తెలిపారు. ప్రశాంతమైన, స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగాయని చెప్పారు.వైసీపీ నాయకులు కూటమి పట్ల ప్రజా వ్యతిరేకత ఉందంటూ విషప్రచారం చేసినప్పటికీ ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇది కేవలం కూటమి విజయం మాత్రమే కాదని, ప్రజల విజయం, ప్రజల ఆశీర్వాదమని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేక రౌడీయిజం, ఫ్యాక్షనిజం రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వారి అధినేత జగన్ వైఖరినే ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. ప్రజల తీర్పును గౌరవించాలని హితవు పలికారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ప్రజా మద్దతు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు అందించిన ఈ విజయంతో మరింత ఉత్సాహంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని, సువర్ణ రామచంద్రపురాన్ని సువర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పప్పుల మసేను వెంకన్న, రవ్వ భూషణం, టేకుమూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి విజయదుందుభి

- కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజభూమి ఏలూరు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లో కూటమి అభ్యర్థులు భారీ సంఖ్యలో విజయాలు నమోదు చేస్తూ ముందుకు సాగుతున్నారు.కూటమి అభ్యర్థుల విజయాలతో నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏలూరులోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సందర్శించి,అక్కడ జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల ఫలితాలపై ఆరా తీస్తూ, కౌంటింగ్ సరళిని పరిశీలించారు.మరోవైపు కూటమి అభ్యర్థులు విజయాలు సాధించడంతో కౌంటింగ్ కేంద్రం వెలుపల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.కేరింతలు, నినాదాలతో పరిసర ప్రాంతం సందడిగా మారింది.విజయోత్సాహంతో



నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తుండగా, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారికి అభివాదం చేస్తూ ఉత్సాహపరిచారు.కౌంటింగ్ కేంద్రం వద్ద కూటమి శ్రేణుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మామిడికుదురు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు

- 10 స్థానాల్లో టీడీపీ, జనసేన హవా.. వైసీపీ, స్వతంత్ర అభ్యర్థికి చెరో స్థానం

ప్రజాభూమి ప్రతినిధి, అమలాపురం రూరల్:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. మండల పరిధిలోని మొత్తం 10 స్థానాల్లో టీడీపీ, జనసేన అభ్యర్థులు చెరో నాలుగు స్థానాల్లో విజయం సాధించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

విజయం సాధించిన అభ్యర్థులు – మెజార్టీ వివరాలు:

పెదపట్నం: జనసేన -- కోన సూర్యనారాయణ (773 ఓట్ల మెజార్టీ), నగరం--1: జనసేన -- తాటికాయల దుర్గ (333 ఓట్ల మెజార్టీ), నగరం--2: టీడీపీ – కోళ్ల సత్యనారాయణ (150 ఓట్ల మెజార్టీ), మొగలికుదురు: టీడీపీ – మల్లికాంబ పనిశెట్టి (816 ఓట్ల మెజార్టీ), గెద్దాడ: టీడీపీ – తాడి నాగేంద్రకుమార్ (70 ఓట్ల మెజార్టీ), ఈదరాడ: జనసేన – ఎరుబండి నాగేశ్వరరావు(చిన్ని) (672 ఓట్ల మెజార్టీ), కొమరాడ--మాకన్నపాలెం: టీడీపీ -- గెద్దం చంటిబాబు (667 ఓట్ల మెజార్టీ), మామిడికుదురు--1: జనసేన -- వన్నెంరెడ్డి సాయిబాబు (150 ఓట్ల మెజార్టీ), మామిడికుదురు--2: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ -- కొల్లాబత్తుల అన్నపూర్ణ (315 ఓట్ల మెజార్టీ), అప్పనపల్లి: స్వతంత్ర అభ్యర్థి – పడవల వి.వి.ఎన్. మల్లేష్ (813 ఓట్ల మెజార్టీ)

పార్టీల వారీగా ఫలితాలు:

టీడీపీ: 4 స్థానాలు
జనసేన: 4 స్థానాలు
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ: 1 స్థానం
స్వతంత్ర అభ్యర్థి: 1 స్థానం

పరిషత్ ఎన్నికల్లో
కూటమి పార్టీ విజయ దుందుభి

- కూటమి పార్టీకే పట్టం కట్టిన పాలకొల్లు నియోజకవర్గం ఓటర్లు

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం , ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి పార్టీ విజయ డంకా మోగించింది. ఆగరు ఎంపీటీసీగా రామారావు కొయ్యే (టిడిపి)5 ఓట్లు మెజారిటీ , ఆగర్తిపాలెం కు నున్నబోయిన గాంధీ(టీడీపీ) 515, అరట్ల కట్ట కు రత్నకుమారి దిగమర్తి (టిడిపి)1097, దగ్గలూరుకు వరదాకాంతం (టిడిపి)493, గవరపేటకు దుర్గా కుసుమ ఎల్లపు (టిడిపి)1005, ,), లంకలకోడేరు వన్ కు సోమ సురేష్ ఆకుల (టిడిపి)650, లంకలకోడేరు.2 ఇంజేటి సువార్త (వైసిపి)8, శివదేవుని చిక్కాలకు కోటిపల్లి పద్మ మనికంట(జనసేన)850, సగం చెరువుకు అంగర వీరభద్ర కుమార్ చిన్న(టిడిపి)206, తిల్లపూడికి సాయి లక్ష్మి ఏవన (జనసేన), వెలివెల కు తోకల మంగ వేణి (టిడిపి) 141 ఓట్లు మెజారిటీ తో ఎంపీటీసీలుగా విజయం సాధించారు.

కాగా చింతపర్రు, కాపవరం, కొత్తపేట ఎంపీటీసీ ఫలితం రావలసి వుంది.అదేవిధంగా ఎలమంచిలి ఎంపీపీ అభ్యర్థులు తాళ్ల నాగరాజు మేడపాడు నుంచి, పీతల శ్రీనివాస్ పెనుమర్రు నుంచి టిడిపి తరపున ఘన విజయం సాధించారు. గుంపర్రు బీజేపీ ఎంపీటీసీ గా చెల్లు బోయిన మోహన్ రావు, జనసేన, టీడీపీ ఎంపీటీసీ లు భారీ మెజారిటీ తో విజయం సాధించారు.

పాలకొల్లు జడ్పీటీసీ అభ్యర్థిని మెడిది ఉషారాణి, యలమంచిలి జడ్పీటీసీ అభ్యర్థిని కొడవటి నాగలక్ష్మి భారీ ఆధిక్యంతో కొనసాగుతున్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు : ప్రశాంతి

- ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
- నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

జిల్లాలో నిర్వహించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు పి. ప్రశాంతి అధికారులకు సూచించారు. శనివారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆమె సందర్శించి, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు చేసిన టేబుళ్లు, ఓట్ల లెక్కింపు విధానం, ఎన్నికల సిబ్బంది విధుల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులు, ఏజెంట్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపును నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ, ఫలితాల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని



సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో ఎ.సరళావతి, ఎంపిడిఓ పద్మజ్యోతి,తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
కోనసీమ
5
ఆదివారం 8 నవంబర్ 2026

ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాల ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాక్ నామ్ "అమ్మ పేరు మీద ఒక మొక్క" అనే కార్యక్రమంలో భాగంగా ఎన్సిసి క్యాడెట్స్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటె కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా మొక్కల నాటె కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా కేవీఆర్ నరసింహారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ లేయర్ బలహీనత పడడం మరియు కాలుష్యం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి మొక్కలను పెంచితే పర్యావరణం



అభివృద్ధి చెందుతుందని, తద్వారా మానవాళికి నాణ్యమైన జీవనం కలుగుతుందని, అందుచేత ప్రతి పౌరుడు మొక్కలను విధిగా నాటాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్సిసి క్యాడేట్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా పలుసేవ పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తద్వారా విద్యార్థులు విలువలతో కూడిన ఉత్తమ పౌరులుగా వారు తయారవుతున్నారని అన్నారు. 63 మొక్కలను ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో నాటడం జరిగినదని కళాశాల సెక్రటరీ కె.వి.ఆర్ సీతారామరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ చైర్మన్ టి కృష్ణమూర్తి , అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి , ఎన్ సీతారామారావు ,ట్రెజరర్ ఆర్ ప్రవీణ్ భాను , ఎన్సిసి అధికారి సంతోష్ ప్రసాద్, అధ్యాపకులు ఎన్ రవికుమార్, జానకిరామయ్య ఉషశ్రీ, రాము, పిడి అప్పారావు తదితరులు మరియు ఎన్సిసి క్యాడేట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



దీపావళి వెలుగులు ప్రజల జీవితాల్లో నిండాలి

- మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి

నూజీవీడు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెంది దేశంలో అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కలల సాకారానికి సృజనాత్మక ఆలోచనలే పునాది



- ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ విశ్వవిద్యాలయంలో ఘనంగా నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుక.. 2 వేల మందికి పైగా విద్యార్థుల సందడి

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:

ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని డాక్టర్ ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ విశ్వవిద్యాలయంలో నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుక వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ రమేష్ శ్రీకొండ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు బాటలు వేయాలని సూచించారు. విశిష్ట అతిథి ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. రావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ చైర్మన్, ఛాన్సలర్ డాక్టర్



రవి వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పట్టభద్రులుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమన్నారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని వినూత్న బోధనా విధానాలను సద్వినియోగం చేసుకుని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ డి. సునీత, సీఈఓ, ప్రో వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఘనంగా సర్ సి.వి. రామన్ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి - నూజీవీడు

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరం లో సర్ సి.వి.రామన్ జయంతిని నిర్వహించడమైనదని పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. భారతదేశానికి చెందిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త. ఆయన తన పరిశోధనలతో భారత దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకు వచ్చారు అని తెలియ చేశారు. భౌతిక శాస్త్రఉపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ 1930 లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు.

నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియాశాస్త్రవేత్తల్లో ఆయన ఒకరు.సి.వి.రామన్ 1888 నవంబర్ 7 న తేదీన తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జన్మించారు. ఆయన తండ్రి చంద్రశేఖర అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. చిన్నప్పటి నుంచే చదువుపై ముఖ్యంగా గణితం మరియు భౌతికశాస్త్రంపై ఎంతో ఆసక్తిఉండేది. చిన్న వయస్సు లోనే చదువులో ప్రతిభ కనబరిచారు. భౌతిక శాస్త్రంలో ఉన్నతవిద్యను పూర్తచేసి పదిశోధనల పై దృష్టిసారించారు. 1954 లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారాన్ని అందించింది. తెలుగుటీచర్ శ్రీ మంగలక్ష్మి మాట్లాడుతూ రామన్ గారు క్రాంతి స్వభావంపై అనేక పరిశోధనలు చేశారు. కాంతి ఒక పారదర్శక పదార్థం. గుండా ప్రయాగించినప్పుడు దానిలోని కొంత భాగం విక్షే పన చెంది తన తరంగ ధైర్యాన్ని మార్చుకుంటుందని కనుగొన్నారు. దీనినే రామన్ ఎఫెక్ట్అంటారు. 1970 నవంబర్ 21 న బెంగుళూరులో మరణించారు.సి.వి.రామన్ జయంతి సంధర్భముగా వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడము జరిగినది. వ్యాస రచనలో ప్రదమ బహుమతి తనూజ్, ద్వితీయ భరత్, త్రుతీయ శివ,కన్సులేషన్ ఎనోష్. వక్తృత్వ పోటీల్లో ప్రధమ సూర్య, ద్వితీయ రాధిక, త్రుతీయ జయ కృష్ణ. చిత్ర లేఖనము వో ప్రధమ అభినయ్, ద్వితీయ అశ్వం త్, త్రుతీయ మహేశ్వరి ఈబహుమతులను సీనియర్ జీవ శాస్త్ర ఉపాధ్యాయులు దుర్గా మల్లేశ్వరరావు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు నాగేంద్రం,నాగరాజు, జయ కుమారి, దుర్గామల్లేశ్వర రావు,శ్రీ మంగలక్ష్మి, జాస్మిన్, వెంకటరమణ, భోగి ప్రసాద్,కృష్ణ కుమారి పాల్గొన్నారు.



జడ్పీటిసి ఎంపీటీసీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి హవా!

- మాజీ శాసనసభ్యులు బాలరాజు సత్తా నిలబెట్టుకున్నారు!
- సత్తా చాటిన మండల కన్వీనర్ సాంద్రప్రసాద్!

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

మండల పరిషత్ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి తన సత్తాను నిలబెట్టుకుంది. వైఎస్ఆర్సిపి జీలుగుమిల్లి మండల కన్వీనర్ సందా ప్రసాద్ నేతృత్వంలో పార్టీని బలోపేతం చేశారు. కూటమికి ఎదురొడ్డి నిలిచి తనదైన శైలిలో పార్టీని ముందుకు నడిపారు. మాజీ శాసనసభ్యులు బాలరాజు నేతృత్వంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లారు. అడుగడుగునా కూటమి ప్రభుత్వాన్ని ఎండగడుతూ ముందుకు సాగారు. దాని ఫలితం ఏమిటి కనిపించింది.
జీలుగుమిల్లి వైసిపి అభ్యర్థి గంగుల రమేష్ గెలుపు
జీలుగుమిల్లి మండలం లోని పి .అంకం పాలెం వైసిపి అభ్యర్థిని వనముల.పద్మ గెలుపు
జీలుగుమిల్లి మండలం లోని దర్భగూడెం వైసిపి ఎంపిపి అభ్యర్థిని సున్నం. ఉషారాణి గెలుపు
జీలుగుమిల్లి మండలం లోని వంకవారిగూడెం జనసేన అభ్యర్థి కుంజా రాంబాబు గెలుపు
జీలుగుమిల్లి మండలం లోని ములగలంపల్లి వైసిపి ఎంపిపి అభ్యర్థిని జిన్నే.కుమారి గెలుపు
జీలుగుమిల్లి మండల జెడ్పీటీసీ అభ్యర్థి గా వైసిపి అభ్యర్థి కోర్స. సూరమ్మ గెలుపు.
జీలుగుమిల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా సాటి చెప్పారు.
జడ్పీటీసీ అభ్యర్థిని గా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కోర్స.సూరమ్మ గెలుపొందారు.
9 ఎంపిటిసి స్థానాలకు గాను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 7 ఎంపిటిసి లు కైవసం చేసుకోగా జనసేన కూటమి కి 2 ఎంపిటిసిలు దక్కాయి. మొదటి నుండి గెలుపు దీమ ప్రదర్శించకుండా చాప కింద నీరులో పని చేస్తూ ముందుకు సాగారు. అదే స్థాయిలో విజయాలను అందిపుచ్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో పది మందికి గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కోట గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీ నవీన్ ప్రైవేట్ ట్రావెల్స్ డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ప్రమాదంలో 10 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. బస్సు బెంగళూరు నుంచి విశాఖకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడిన ప్రయాణికులను ఆస్పత్రికి తరలించారు.

మండలంలో టిడిపి హవా

7 ఎంపీటీసీలు టిడిపి, 3 ఎంపీటీసీలు వైసీపీ గెలుపు

ప్రజా భూమి ప్రతినిధి, కుక్కునూరు



కుక్కునూరు మండలంలో జరిగిన పరిషత్ ఎన్నికలలో శనివారం నాడు జరిగిన ఓట్ల లెక్కింపులలో మండలంలో పది ఎంపీటీసీ స్థానాలకు గాను తెలుగుదేశం 7 ఎంపీటీసీ స్థానాలు గెలుచుకోగా, మూడు ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలుచుకుంది. మండలంలోని టిడిపి అభ్యర్థులు వేలేరు ఎంపీటీసీ స్థానం తాళ్లూరు సురేష్ 899, అమరవరం తోటకూర రజిత 240, మాధవరం సున్నం మహేష్ 140,. దామరచర్ల గుడ్ల వెంకటేశ్వరరావు 98, కుక్కునూరు 1 పిచ్చుక రాజు 61, కుక్కునూరు 2 ఆశ శ్రీలత 251, దాచారం కంటే వెంకట నరసమ్మ 581, ఓట్ల ఆధిక్యంతో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. వైసిపి నుండి గణపవరం ఎంపీటీసీగా కాటవరపు వసంత 756, విజరం నూనె జ్యోతి 19, కివ్వాక ఊకే రాధ 70 ఓట్ల ఆధిక్యంతో వైసిపి అభ్యర్థులుగా గెలుపొందారు. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన మాధవరం ఎంపీటీసీ అభ్యర్థి సున్నం మహేష్ ఎంపీపీ రేసులో ఉన్నారు ఇదిలా ఉండగా కుక్కునూరు జడ్పిటిసి అభ్యర్థి బొంతు కోమలాదేవి ముందంజలో ఉన్నారు. దీనితో మండలంలో టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

వేదశాస్త్ర పాఠశాల అభివృద్ధికి

అంకితభావంతో కృషి చేస్తా



ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాద్రి లక్ష్మీ నృసింహస్వామి వేదశాస్త్ర పాఠశాల, మార్కండేయ సంస్కృత కళాశాల పునరుద్ధరణ సమితి నూతన కార్యదర్శి, కోశాధికారిగా సూరి శోభనాద్రి శాస్త్రిని పాఠశాల కార్యవర్గం శుక్రవారం (నవంబర్ 6) ఏకగ్రీవంగా ఎన్నుకొని బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. పాఠశాల నిర్వహణ బాధ్యతలను మనస్ఫూర్తిగా, అంకితభావంతో సమర్థంగా నిర్వహించడంతో పాటు విద్యాసంస్థ అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని శోభనాద్రి శాస్త్రి తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ ఆచార్య శలాక రఘునాథ శర్మ, ఉపాధ్యక్షులు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ దోర్బల ప్రభాకర శర్మ, పేర్వేల రఘు (విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి), ఉప కార్యదర్శి యల్లాజోస్యుల సుబ్రహ్మణ్య దొరై (న్యాయవాది), సభ్యులు తిప్పాభొట్ల వెంకట సత్య గంగాధర కుమార్, సురానేని పార్థసారథి, కుమారి సూరి హాసిని పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి ఫలాలే ఇంతటి విజయానికి కారణం

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు

నూజీవీడు పట్టణంలో మంత్రివర్యులు స్వగృహంలో కూటమి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా అభ్యర్థులు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి పూలదండలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. వారందరికీ మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. స్థానిక ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి విజయానికి అందరూ కలిసి సమన్వయంతో అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులందరికీ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపి, రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదామని, అభివృద్ధిని సాధిద్దామనిపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, నూజీవీడు నియోజకవర్గ కూటమి పార్టీ ఎంపీటీసీ ల ఇంతటి ఘన విజయానికి కారణం కార్యకర్తల పట్టుదల, కృషి అని, ఇది కూటమి కుటుంబ సభ్యులందరి విజయం అని అభివర్ణించారు. నా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి ఫలితం ఇది అన్నారు. చెప్పిందే చేశాం, గనుక ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివందనం తెలుపుతున్నామని మంత్రి తెలిపారు.అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని, ముమ్మాటికీ ప్రజావిజయమని మంత్రి స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికకాబడిన అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సంక్షేమానికి సమిష్టిగా అడుగులు వేద్దామని మంత్రి కొలుసు పార్థసారథిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ అగ్రిమిషన్ వైస్-చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గెలుపొందిన అభ్యర్థులు ఎస్. రామారావు, తోట ప్రభాకర్, యణమండల నాని, తగరపు బుజ్జి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చెస్ పోటీల నందు ఛాంబర్స్

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో ఇంటర్ కాలేజీ యేట్ మహిళా చెస్ పోటీలో ఛాంబర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ, తృతీయ సంవత్సరం బిఎస్సి చదువుతున్న ఏజీ విజయేశ్వరి, సిహెచ్ జ్యోతి గ్రేస్, డి గాయత్రీ, ఎం త్రివేణి, కేవైఎన్ అఖిలలు నాలుగవ స్థానంలో గెలుపొందినారని కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు తెలిపినారు. ది. 07-10-2026న ఈ పోటీలు భీమవరం డాక్టర్ బి.వి రాజు డిగ్రీ కళాశాలలో నిర్వహించబడినవని ఈ పోటీలు నందు ప్రావీణ్యం సాధించిన వారిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తరపున సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా చెస్ పోటీలకు పంపించబడునని అన్నారు. తమ విద్యార్థులను విశ్వవిద్యాలయ స్థాయిలో నాలుగవ స్థానం సాధించుట అత్యంత సంతోషదాయకంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని బహుమతులు గెలుచుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులు ఆల్రౌండ్ డెవలప్మెంట్ లక్ష్యంగా అధ్యాపక బృందం పనిచేయటం వల్ల ఒకపక్క అకాడమిక్ గాను మరొక ప్రక్క సాంస్కృతికంగా, క్రీడ

అంశాలలో ముందంజలో నిలుస్తున్నారని బహుమతి గెలుచుకున్న విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బండారు అప్పారావు ని అభినందించారు. తదుపరి బహుమతి గెలుచుకున్న విద్యార్థులనుకళాశాల యాజమాన్యం పుష్పగుచ్ఛం మరియు గెలుచుకున్న మెమెంటోలతో అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కేవీ సీతారామరాజు, ట్రెజరర్ ప్రవీణ్ భాను, అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి, ఎం సీతారామారావు, అధ్యాపకులు ఎన్ రవికుమార్ రాము, రాంబాబు, రాధా మాధవి, ఉషశ్రీ, సత్యవేణి, రంజిని తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
ఆదివారం 08 నవంబరు 2026

నార్పలలో వైఎస్సార్‌సీపీ ఫైత్రయాత్ర!

16 ఎంపీటీసీ స్థానాల్లో 13 కైవనం.. తిరుగులేని ఆధివత్యం!
టీడీపీకి మూడు స్థానాలే.. ఎంపీపీ పీఠం వైఎస్సార్‌సీపీ ఖాతాలోకి!

ప్రజా భూమి నార్పల

నార్పల మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల తుది ఫలితాల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయభేరి మోగించింది. మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 13 స్థానాలను కైవసం చేసుకుని ప్రత్యర్థి పార్టీలకు గట్టి షాక్ ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ మూడు స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాలతో నార్పల మండలంలో వైఎస్సార్‌సీపీ తన రాజకీయ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది.

వైఎస్సార్‌సీపీకి 13 స్థానాలు.. నార్పల--1, నార్పల--2, నార్పల--3, నార్పల--4, నార్పల--5, పప్పూరు, గంగనపల్లి, దుగుమర్రి, వెంకటంపల్లి, కేశేపల్లి, గద్దంనాగేపల్లి, బండ్లపల్లి, శోధనపల్లి ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.

టీడీపీకి మూడు స్థానాలు.. :బొందలవాడ ఎంపీటీసీ స్థానం ఏకగ్రీవం కాగా, గూగూడు, చామలూరు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు.

వైఎస్సార్‌సీపీ ఖాతాలో ఎంపీపీ పీఠం! : 16 స్థానాల్లో 13 స్థానాలను సాధించడంతో మండల పరిషత్‌పై వైఎస్సార్‌సీపీ పట్టు సాధించింది. ఎంపీపీగా వైఎస్సార్‌సీపీకి చెందిన స్వాతి లత ఎన్నికయ్యారు. ఈ విజయంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. మండలవ్యాప్తంగా పార్టీ శ్రేణులు విజయోత్సాహంలో మునిగిపోయాయి.మూడు స్థానాలకే టీడీపీ పరిమితం కావడం, 13 స్థానాలతో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన మెజారిటీ సాధించడం నార్పల

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-సుస్థిర జీవనశైలి అలవాట్లతోనే భవిష్యత్ తరాలకు భద్రత-ప్రిన్సిపాల్ డా. అంజలి దేవి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. అంజలి దేవి పేర్కొన్నారు. కళాశాల ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న సుస్థిర జీవనశైలి వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటో తేదీ నుంచి వారం రోజులపాటు సుస్థిర జీవనశైలి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని ఎకో క్లబ్, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ తదితర విభాగాలు, జాతీయ సేవా పథకం విభాగం సమన్వయంతో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించినట్లు వివరించారు. ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం, నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, పర్యావరణహితమైన జీవన అలవాట్లను అలవరచుకోవడం వంటి అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వారం రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా నిరుపయోగంగా పడివున్న వస్తువులతో విద్యార్థులు అందమైన కళాకృతులు, బొమ్మలను తయారుచేసి కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఉంచడం అభినందనీయమన్నారు. వ్యర్థ వస్తువులను సైతం సృజనాత్మకంగా ఉపయోగించుకోవచ్చని విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా నిరూపించారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ స్పృహతో పాటు సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త డా. యశోద రాణి, అధ్యాపకులు డా. శ్రీధర్, డా. శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించినకూటమి ప్రభుత్వం.



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. పుట్లూరు మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పిటిసి స్థానం ఉండగా 11 స్థానాలలో కూటమి ప్రభుత్వం విజయాన్ని సాధించింది. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఎన్నికలకు దూరంగా ఉండటంతో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. పుట్లూరు మండల కేంద్రంలో పెద్దయ్య గారి కళ్యాణి 1780 పైచిలుకు ఓట్లతో గెలుపొందడం జరిగినది.

గెలుపు మరింత బాధ్యతను పెంచింది. పెద్దయ్య కళ్యాణి



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం తరపున ఎన్నికలలో పోటీ చేసిన పెద్దయ్య గారి కళ్యాణి ఎంపీటీసీ అభ్యర్థిగా గెలుపొందారు. ఈ సందర్భంగా పెద్దయ్య కళ్యాణి మాట్లాడుతూ ఈ గెలుపు నాపైన మరింత బాధ్యత పెంచిందని గ్రామంలో ఏ సమస్య తలెత్తకుండా తమ వంతు కృషి చేస్తానని ముఖ్యంగా పుట్లూరు గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా తమ వంతు కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమ గెలుపుకు కారణమయ్యాయని తమ గెలుపుకు కారణమైనటువంటి ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తమ వంతు కృషిగా గ్రామ అభివృద్ధికి పాటుపడదానని ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని మరొక్కసారి తమను గెలిపించిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తమ కుటుంబం రాజకీయ కుటుంబం కానప్పటికీ మొదటిసారిగా రాజకీయాల్లోకి వచ్చి ఎంపీటీసీగా పోటీ చేసిన నన్ను గెలిపించిన పుట్లూరు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తానని గ్రామాభివృద్ధికి తోడ్పడతానని తన గెలుపు మరింత బాధ్యతను పెంచిందని ఆమె తెలిపారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

-కౌంటింగ్ కేంద్రంలోకి పీఏల అనుమతిపై వైసీపీ అభ్యంతరం-పోలీసులతో వేణు రెడ్డి వాగ్వాదం

-ఏఎస్పీ జోక్యంతో సద్దుమణిగిన వివాదం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల ఓట్ల లెక్కింపు వేళ హిందూపురం కౌంటింగ్ కేంద్రం రాజకీయ వివాదానికి వేదికైంది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు (పీఏలు), వలువురు టీడీపీ నాయకులు కౌంటింగ్ నిర్వహిస్తున్న కళాశాల ఆవరణలో ఉండటంపై వైఎస్సార్‌సీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీకి మరో న్యాయమా.. అంటూ వైసీపీ ముఖ్య నాయకులు వేణురెడ్డి పోలీసులను నిలదీయడంతో కొద్దిసేపు అక్కడ వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. చివరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. హిందూపురం నియోజకవర్గ వరిధిలోని హిందూపురం రూరల్ మండలంతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ స్థానాలు, మూడు జెడ్పీటీసీ స్థానాల ఓట్ల లెక్కింపు ప్రక్రియను శనివారం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సీఐలు, పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కొనసాగుతున్న సమయంలో ఎమ్మెల్యే బాలకృష్ణకు చెందిన ఇద్దరు పీఏలు పలువురు టీడీపీ నాయకులతో కలిసి కళాశాల ఆవరణలో ఉన్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులకు సమాచారం అందింది. వారిలో ఒకరు స్థానికేతరుడని, కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు సిద్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు వేణురెడ్డి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు వారిని లోపలికి వెళ్లకుండా గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన వేణురెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బాలకృష్ణకు చెందిన ఇద్దరు పీఏలు కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఉండటానికి ఎవరు అనుమతించారని, వారిలో ఒకరు స్థానికేతరుడైనప్పటికీ లోపలికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన వారికి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీ నాయకులకు మరో న్యాయమా.. రాజ్యాంగంలో ఇలాంటి నిబంధనలు ఉన్నాయా.. అంటూ పోలీసులను నిలదీశారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం తీవ్రరూపం దాల్చింది. గేటు వద్ద తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌంటింగ్ కేంద్రంలో అధికార పార్టీకి చెందిన నాయకులకు అనుమతి ఇచ్చి, ప్రతిపక్ష నాయకులను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ వైసీపీ శ్రేణులు ప్రశ్నించాయి. దీంతో అక్కడ కొద్దిసేపు రాజకీయ వాతావరణం వేడెక్కింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన స్వయంగా జోక్యం చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న బాలకృష్ణ పీఏలు, ఇతర నాయకులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులను కూడా పోలీసులు అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మొత్తానికి ప్రజాప్రతినిధుల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతున్న సమయంలో కౌంటింగ్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాజకీయంగా చర్చనీయాంశమయింది. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాజకీయ నాయకులు, ఇతర వ్యక్తుల ఉనికి, వారికి కల్పించే అనుమతుల విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా పర్తించాలనే అంశం ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చింది.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ శ్యాంప్రసాద్

-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని హిందూపురం రూరల్ మండలంతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాల ఎంపీటీసీ స్థానాలు, మూడు జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను శనివారం హిందూపురం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ హాల్‌లోకి వెళ్లి ఓట్ల లెక్కింపు జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కౌంటింగ్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని సూచించారు. మరోవైపు కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అడిషనల్ ఎస్పీలు అంకితా సురాన, మహేష్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ రవిబాబుతో పాటు సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది భద్రతా విధుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అంకితా సురాన మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్‌తో పాటు పోలీసు 30 యాక్ట్ అమల్లో ఉన్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏ విధంగా సహకరించారో, అదే విధంగా కౌంటింగ్ సమయంలోనూ పోలీసులకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కంబదూరు మండలంలో టీడీపీ విజయదుందుభి.. 6 ఎంపీటీసీ స్థానాలు కైవసం!



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం (కళ్యాణదుర్గం)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం, కంబదూరు మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు సత్తా చాటారు. మొత్తం 15 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేయగా, ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం 6 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. విజయం సాధించిన టీడీపీ అభ్యర్థులు ములకనూరు: 143 ఓట్ల మెజారిటీతో టీడీపీ ఘనవిజయం. కంబదూరు-1 టీడీపీ అభ్యర్థి సమతమ్మ 469 ఓట్లతో విజయం. తిమ్మాపురం-1 మాల మారెన్న 150 ఓట్లతో విజయం. తిమ్మాపురం-2 టీడీపీ అభ్యర్థి సుబ్బరాయుడు విజయం. మరిమాకులపల్లి టీడీపీ అభ్యర్థి విజయం. ఓబుగానపల్లి టీడీపీ అభ్యర్థి విజయం కంబదూరు మండలంలో టీడీపీ విజయపరంపర.. ఆరు ఎంపీటీసీ స్థానాలతో శ్రేణుల్లో ఉత్సాహం, యాటకల్లు ఎంపీటీసీ 196 ఓట్లతో టీడీపీ అభ్యర్థి ఘన విజయం. శెట్టూరు మండలం బొచ్చుపల్లి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి జ్యోతి 607 ఓట్లతో ఘన విజయం. శెట్టూరు మండలం చిన్నంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి ఈరన్న 118 ఓట్లతో విజయం. శెట్టూరు మండలం లక్ష్మంపల్లి టీడీపీ అభ్యర్థి మద్రిస్వామి 676 ఓట్లతో ఘన విజయం. శెట్టూరు మండలం ఖైరేవు టీడీపీ అభ్యర్థి మనోహర్ 157 ఓట్లతో విజయం. శెట్టూరు మండలం కనకూరు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి 157 ఓట్లతో విజయం సాధించారు. మండలంలోని మొత్తం 13 వీూజ స్థానాలకు గాను 13 స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి క్లీన్ స్వీప్ చేశారు. గ్రామాల వారీగా టిడిపి విజేతలు బత్తలపల్లి, బోరంపల్లి, బెద్రహళ్లి, చాపిరి, దురదకుంట, తూర్పు కోడిపల్లి, గరుడాపురం, గొల్ల, హులికల్లు, కళ్యాణదుర్గం (రూరల్), కురుబరహళ్లి, మానిరేవు, ముదిగల్లు,13 స్థానాల్లో టీడీపీ జెండా ఎగరడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ ఘన విజయం కూటమి ప్రభుత్వ అభివృద్ధికి, మీూా అమిలినేని సురేంద్రబాబు నాయకత్వానికి నిదర్శనమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

కలసపాడు జడ్పిటిసిగా జనసేన కూటమి అభ్యర్థి విద్యావతి గెలుపు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు జడ్పిటిసి స్థానాన్ని జనసేన పార్టీ కైవసం చేసుకుంది ఆ పార్టీ అభ్యర్థి భవనాసి విద్యావతికి 9147 ఓట్లు పోలయ్యాయి ,వైసిపి అభ్యర్థి సుధా అనురాధకు 7746 ఓట్లు వచ్చాయి వైసిపి అభ్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైనప్పటికీ విద్యావతి 1401 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది ,ఈ గెలుపు బద్వేల్ తెదేపాఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి, కలసపాడు మండల 13 గ్రామ పంచాయతీల కూటమి నాయకుల విజయమని ఆమె తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ రంతు, దుద్దిరెడ్డి, వెంకట్రెడ్డి, ఈశ్వర్ రెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల అనుమతి లేనిదే ర్యాలీలు ఊరేగింపులు నిషేధం..?



ప్రజాభూమి యల్లనూరు

యల్లనూరు మండలం వ్యాప్తంగా ఎంపీటీసీ జడ్పిటిసి కౌంటింగ్ ఫలితాలు వెలువడిన అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్లపై ర్యాలీలు బాణసంచా డీజేలు అనుమతించ బడవని ఎస్ఐ రామాంజనేయ రెడ్డి తెలిపారు అదేవిధంగా రోడ్లపై ర్యాలీలు నిర్వహించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు రెచ్చగొట్టేలా నినాదాలు చేయడం కవింపు చర్యలకు పాల్పడడం ప్రత్యర్థులపై దాడులు చేయడం లేదా బెదిరింపులకు పాల్పడిన సహించేది లేదన్నారు ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉన్నప్పటికీ సమయస్ఫూర్తితో విజేతలు మరియు ఓడినవారు సంయమనం పాటించి ఫలితాలను గౌరవించాలని ఆయన కోరారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసిన సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే పోస్టులు తప్పుడు ప్రచారం చేసిన అటువంటి వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

గండిక్షేత్రంలో యాచకులు, భక్తులకు అల్పాహారం పంపిణీ

- పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం



ప్రజాభూమి, చక్రాయపేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రంలో బండ పల్లి పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు గండి క్షేత్రానికి చేరుకుని దివంగత పుల్లారెడ్డి జ్ఞాపకార్థం యాచకులు, భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. దివంగత బండపల్లి పుల్లారెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన వర్ధంతి రోజున పేదలకు, భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా దివంగతుల జ్ఞాపకాలను చిరకాలం గుర్తుంచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి కుమారుడు బండపల్లి శివకేశవరెడ్డి, మనవరాలు బండపల్లి రితిక రెడ్డి, ఉత్తమారెడ్డి, ఓబుల్ రెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
ఆదివారం 08 నవంబరు 2026

స్థానిక ఎన్నికలు ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు అయ్యింది

-మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఎలక్షన్లను చూస్తే ప్రజాస్వామ్యం అపహాస్య పాలు కావడం జరిగిందని. మాజీ పంచాయతీ రాజ్ ఁ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఘాటుగా విమర్శించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీహార్. యూ.పీ. మాఫియా చేతుల్లో దౌర్జన్యాలు జరిగేవని అనేవారు కానీ ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక మున్సిపాలిటీ కార్పొరేషన్ జడ్పిటిసి ఎంపిటిసి పరిషత్ ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు దోపిడీలు అక్రమాలు వైసీపీ నాయకుల ఆస్తులను ధ్వంసం చేయడం అది కూడా పోలీసుల సమక్షంలోనే జరుగుతున్నను కళ్ళులేని కబోదిల్లాగా చూస్తూ ఉండడం మళ్ళీ వైసీపీ నాయకుల పైనే అక్రమ కేసులు బనాయించడం. వారిని జైల్లోకి పంపడం ఇదంతా కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఎలక్షన్ కమిషన్ . పోలీస్ అధికారులు శాంతి పద్ధతులు కాపాడాల్సిన వారే. అధికార



పార్టీకి తొత్తులుగా మారి వన్ సైడ్ వారిగా చేయడం దేశ చరిత్రలోనే ఎక్కడ ఏ రాష్ట్రంలో జరగ లేదు. పులివెందులలో తెలుగుదేశం పార్టీ వారు జరిపి న. దౌర్జన్యకాండ. దహన కాండ. బయటి నుండి రౌడీలను తెచ్చి చేయించడం. మళ్లీ వైసిపి నాయకుల పైనే 1000 మందిపై నాన్ బేల్ బుల్. కేసులు పెట్టి. కనిపించిన వారిని కనిపించినట్లు అనే అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతున్నదని అక్కడ పోలీసులు అతి ఉత్సాహం చూపించి ఏకే 47 తుపాకీతో ప్రజలను బెదిరించడం జరిగిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ప్రపంచ దేశాలన్నిటికీ తెలుసు. కానీ నేడు నేషనల్ మీడియాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అందరూ చూస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామి అయిదున్నది. ప్రధాని నరేంద్ర మోడీ గాని అమిత్ షా గాని .రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను దౌర్జన్యకాండము చూస్తూ ఉన్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బిజెపి పార్టీ కూడా ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది. జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ కూడా జరుగుతున్న అక్రమాల గురించి ఒక్క మాట మాట్లాడకపోవడం వారి పార్టీ వారిపైనే టిడిపి రెబెల్ గా పోటీ చేసి వారిని ఓడించడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు సక్రమంగా జరిగాయని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రజాస్వామ్యం లో ప్రజలందరికీ ఓటు హక్కు వినియోగించుకునే హక్కు ఉందని అది ఈనాడు సామాన్య ప్రజలు కూడా ఓటు వేయలేని పరిస్థితి వచ్చిందని. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పుడు గ్రామపంచాయతీ ఎలక్షన్లు పార్టీ రహితంగా జరగబోతున్నాయని. గ్రామపంచాయతీల్లో ఎవరైతే సర్పంచ్ అయితే బాగుంటుందో ఆ గ్రామ పంచాయతీకి చెందిన ప్రజలే నిర్ణయిస్తారని కావున వైఎస్ఆర్సిపి క్యాడర్ నాయకులు అందరూ కూడా సిద్ధంగా ఉండాలని. ప్రజల్లో వైసీపీ పార్టీకి బలం బాగా పెరిగిందని. అందువల్ల గ్రామపంచాయతీ ఎలక్షన్లో తమ సత్తా చూపాలని కోరారు. ఒక సామాజిక వర్గంపైనే రాయలసీమలో ప్రకాశం నెల్లూరు మరియు గుంటూరు ప్రాంతంలో ఉన్న నాయకుల పైనే అణిచివేత వేయడానికి ఆ వర్గాన్ని అన్ని విధాలా దెబ్బతీయడానికి అధికార పార్టీ కుట్ర చేసిందనే విషయం ఆ సామాజిక వర్గానికి చెందిన మేధావులు విశ్లేషకులు సీనియర్ నాయకులు అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పడం జరిగిందని. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే ఇప్పుడు దౌర్జన్యం చేసిన కార్యకర్తలు నాయకులు వరిస్థితి ఏ విధంగా ఉంటుందో వారే ఆలోచించుకోవాలని ఈ విషయం ప్రజలే అంటున్నారని అన్నారు కర్మ సిద్ధాంతం ఎవరిని వదలదు తప్పు చేసిన వారిపై శిక్ష తప్పదని. ఇప్పుడు సపోర్ట్ చేసిన వారు ఎవరు కూడా అప్పుడు సపోర్ట్ చేయరని నాగార్జున రెడ్డి అన్నారు.

చంద్రబాబు చేతిలో ఎన్నికల వ్యవస్థ అభాసుపాలు

ఎస్ ఈ సి ని తప్పుదారి పట్టించింది కూటమి ప్రభుత్వమే -ఓటమిలోనూ నైతిక విజయం వైకాపాదే - ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల :
జరిగిన ఎన్నికల్లో అధికార దుర్వినియోగం చేసి పోలీసులను ఇష్టం వచ్చినట్లు వాడుకున్నారని, ఎస్ ఈ సి ని పూర్తిగా తప్పుదారి పట్టించింది చంద్రబాబు నాయుడేనని, వైకాపా ఓడినా నైతికంగా గెలిచినట్లేనని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.శనివారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ ఎన్నికల్లో నాలుగు మండలాల్లో తెదేపా నాయకులు ఇష్టం వచ్చినట్లు దొంగ ఓట్లు వేసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, అయినా ప్రజలు తమ వైపు ఉండటంతో వేముల జడ్పీటీసీగా నాదెండ్ల సత్య ప్రభావతమ్మ 1569 ఓట్లతో, వేంపల్లిలో బత్తల వెంకట శివమ్మ 19192 ఓట్లతో భారీ మెజార్టీతో గెలిచారని తెలిపారు. పులివెందుల, లింగాల మండలాల్లో జడ్పీటీసీలు స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని అన్నారు.ఈ రెండు మండలాల్లో తమ ఏజెంట్లను రానివ్వకుండా, ఓటర్లను ఓటు వేయకుండా తెదేపా నాయకులు భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు కక్షపూరితంగానే పులివెందులపై ప్రత్యేక దృష్టి సారించి పోలీసులను ఇష్టానుసారంగా వాడుకుని, పోలీసులే ఓటర్లను బూతుల వద్దకు రానివ్వకుండా వెనక్కి పంపించారని అన్నారు. గ్రామాల్లో వైకాపా నాయకులపై పోలీసులు అక్రమ కేసులు పెడితే,



గ్రామాల్లోని అక్కచెల్లెమ్మలు ముందుకు వచ్చి ఓట్లు వేయించారని తెలిపారు. లింగాల మండలంలో 33 పోలింగ్ బూతులకు గాను 14 బూతుల్లో తెదేపా నాయకులు దౌర్జన్యంగా ఓట్లు వేసుకున్నారని అన్నారు.స్వేచ్ఛాయుత ఓటింగ్ జరిగితే వైకాపా ప్రభంజనం సృష్టిస్తుందని అందరికీ తెలిసిన విషయమేనని, బీజేపీ, తెదేపా, జనసేన మూడు పార్టీలు కలిసి వచ్చినా వేంపల్లిలో వైకాపా అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచారని అన్నారు. ఇన్ని దౌర్జన్యాలు, అరాచకాలు చేసిన తర్వాత కూడా తమ పార్టీ ఘన విజయం సాధించిందని, ఈ విజయం నాయకులు, కార్యకర్తల విజయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇంత ఘోరంగా ఎన్నికలు జరిపే బదులు మరో మార్గం ఎంచుకుంటే బాగుంటుందని అన్నారు.

కార్తీక మాస బ్రహ్మోత్సవాలకు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సిద్ధం

ఘనంగా ఆహ్వాన పత్రిక విడుదల -- భక్తులకు సకల ఏర్పాట్లు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవంబర్ 10, మంగళవారం నుంచి డిసెంబర్ 8, వరకు నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ఆహ్వాన పత్రికను ఘనంగా విడుదల చేశారు. ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మధు శర్మ, బ్రహ్మత్వంలో, ఆలయ కమిటీ సభ్యుల నేతృత్వంలో ఈ ఆహ్వాన పత్రిక విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ కార్తీక మాసంలో స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకునేలా దర్శన క్యూలైన్లు, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక



వైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ పుణ్యక్షేత్రంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారు భక్తుల కొంగుబంగా రంగా విరాజిల్లుతున్నారు. నిత్యం స్వామివారి నామస్మరణతో, ముఖ్యంగా ముక్తకంఠంతో మారుమోగే 'ఓం నమఃశివాయ' పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటోంది. కార్తీక మాసంలో శివారాధన, అభిషేకాలు, దీపారాధనలకు విశేష ప్రాధాన్యత ఉందని, భక్తులందరూ ఈ పవిత్ర మాసంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు మధు శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, గొంగలిరెడ్డి రామిరెడ్డి, చెల్లెకాంపల్లి నాగేశ్వరరావు రెడ్డి, ఆలమూరి మురళి, కే. శ్రీను, తులసి సుబ్బయ్య శ్రేష్టి, శ్రీకాంత్, చిన్ని, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో తెదేపా జెండా ఎగిరింది

1463 ఓట్ల మెజార్టీతో భారతి ఘన విజయం - లింగాలలో సరళాదేవి గెలుపు - వేముల, వేంపల్లిలో వైకాపా విజయం

ప్రజాభూమి, పులివెందుల :
పులివెందులలో వైకాపాకు గట్టి దెబ్బ తగిలింది. మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటమి నుంచి కోలుకోకముందే జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా తెదేపా విజయం సాధించడంతో వైకాపాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శనివారం స్థానిక న్యాక్ భవనం సమీపంలో ఉన్న రవణప్ప నత్రం పాఠశాలలో పులివెందుల, లింగాల, వేంపల్లి, వేముల జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగింది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భారతి తన సమీప ప్రత్యర్థిపై 1463 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. లింగాల మండల జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళాదేవి వైకాపా అభ్యర్థి పెద్దమల్లు శ్రీదేవిపై



1568 ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సరళాదేవి, భారతిలు మాట్లాడుతూ ప్రజలు అందించిన విజయాన్ని బాధ్యతగా నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. అత్యధిక మెజార్టీతో తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పులివెందుల తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవిలకు రుణపడి ఉంటామని, తెదేపా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.
వేముల, వేంపల్లిలో వైకాపా జడ్పీటీసీల విజయం
వేముల, వేంపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు విజయం సాధించారు. వేముల మండల జడ్పీటీసీ ఎన్నికల్లో నాదెండ్ల సత్య ప్రభావతమ్మ తెదేపా అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మిపై 1569 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే వేంపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల్లో బత్తల వెంకట శివమ్మ జనసేన అభ్యర్థిపై 19192 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్న వైసీపీ

- 19,203 ఓట్ల భారీ మెజారిటీతో బత్తల వెంకట శివమ్మ ఘన విజయం

ప్రజాభూమి, వేంపల్లె
జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మ ఘన విజయం సాధించారు. వేంపల్లి జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవిపై 19,203 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో జడ్పీటీసీ స్థానం వైసీపీ ఖాతాలో చేరింది. ఓట్ల లెక్కింపులో బత్తల వెంకట శివమ్మకు 23,005 ఓట్లు రాగా, జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి 3,802 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థి మున్నీకి 69 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి హజిరూన్కు 190 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 328 ఓట్లు రాగా, 737ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. భారీ మెజారిటీతో బత్తల శివమ్మ విజయం సాధించడంతో వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



ముందస్తు దీపావళి వేడుకల్లో శ్రీ చైతన్య విద్యార్థుల సందడి

- నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు
- కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
ముందస్తు దీపావళి వేడుకలను పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ నందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని విద్యుద్దీపాలు, ఆకర్షణీయమైన అలంకరణలతో ముస్తాబు చేశారు. సంప్రదాయ దుస్తులు, విభిన్న వేషధారణల్లో వచ్చిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సందేశాత్మక నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీపావళి పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిన్నారులు చేసిన ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. అనంతరం బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ దీపావళి చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, బాణసంచా వల్ల కలిగే వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించి పండుగను జరుపుకోవాలని సూచించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.



టక్కోలు, పొన్నవోలులో భారీ మెజారిటీతో విజయం

– స్వతంత్ర అభ్యర్థి సింగం వద్మావతి.. టీడీపీ అభ్యర్థి జ్యోతి శివారెడ్డి గెలుపు

ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండలంలోని టక్కోలు, పొన్నవోలు ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీలతో అభ్యర్థులు విజయం సాధించారు. శనివారం కడపలోని మాంట్ఫోర్ట్ పాఠశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో టక్కోలు ఎంపీటీసీగా స్వతంత్ర అభ్యర్థి సింగం వద్మావతి, పొన్నవోలు ఎంపీటీసీగా టీడీపీ అభ్యర్థి జ్యోతి శివారెడ్డి గెలుపొందారు. టక్కోలులో మొత్తం 3,745 ఓట్లకు 2,661 ఓట్లు పోలయ్యాయి. సింగం పద్మావతికి 2,357 ఓట్లు, బత్తెన విజయలక్ష్మికి 201 ఓట్లు లభించగా, నోటాకు 60 ఓట్లు, 43 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. దీంతో పద్మావతి 2,156 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆమె సిద్దవటం మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి సతీమణి కావడం విశేషం. పొన్నవోలులో మొత్తం 2,693 ఓట్లకు 1,196 ఓట్లు పోలయ్యాయి. టీడీపీ అభ్యర్థి జ్యోతి శివారెడ్డికి 1,100 ఓట్లు, వైసీపీ అభ్యర్థి సౌరెడ్డి విజయలక్ష్మికి 86 ఓట్లు లభించాయి. నోటాకు 6 ఓట్లు, 4 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. దీంతో జ్యోతి శివారెడ్డి 1,014 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రెండు ఎంపీటీసీ స్థానాల్లోనూ భారీ మెజారిటీలతో విజయం సాధించడంతో ఆయా పార్టీల శ్రేణులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్తో జాతీయ సమైక్యతకు బలం

11వ బెటాలియన్ పీఎం శ్రీ జెడ్పీ హైస్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాభూమి, సిద్దవటం: ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా 11వ బెటాలియన్లోని పీఎం శ్రీ జెడ్పీ హైస్కూల్లో పంజాబ్ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానంపై శనివారం ప్రత్యేక



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్--పంజాబ్ రాష్ట్రాల మధ్య ఉన్న సాంస్కృతిక అనుబంధాన్ని చాటుతూ 'భిన్నత్వంలో ఏకత్వం' స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులను ధరించిన విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొతులూరయ్య మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే విద్యార్థులకు వివిధ రాష్ట్రాల భాషలు, సంస్కృతులు, జీవన విధానాలను పరిచయం చేయడం ద్వారా జాతీయ సమైక్యత, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. పంజాబ్ను భారతదేశ ధాన్యాగారంగా, ఆంధ్రప్రదేశ్ను అన్నపూర్ణ భూమిగా పేర్కొంటూ రెండు రాష్ట్రాల సంస్కృతుల్లో అనేక సారూప్యతలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమ సమన్వయకర్త, నిర్వాహకులు, జేవీవీ కడప జిల్లా అధ్యక్షుడు సమీర్ బాషా మాట్లాడుతూ.. పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో పాటు ఇతర రాష్ట్రాల సంస్కృతి, ఆహారపు అలవాట్లు, పండుగలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంజాబ్ సంప్రదాయాలను ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలతో పోల్చి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు యూనుస్ మాట్లాడుతూ భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు వేరైనా మనమంతా ఒకే దేశానికి చెందినవారమనే భావననే 'భిన్నత్వంలో ఏకత్వం'కు నిజమైన ప్రతిరూపమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నూతన భవన నిర్మాణానికి కొమెర హరినాథ్ రూ.20 వేల విరాళం

సేవా కార్యక్రమాలకు దాతల సహకారం అభినందనీయం -- సేవాసమితి అధ్యక్షులు రాజు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపట్టిన నూతన భవన నిర్మాణానికి దాతల నుంచి సహకారం అందుతోంది. ఇందులో భాగంగా పులివెందుల పట్టణం కడప రోడ్డులోని హనుమాన్ నగర్కు చెందిన వ్యాపారవేత్త కొమెర హరినాథ్ శనివారం రూ.20,000 (ఇరవై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. సేవాసమితి ఆధ్వర్యంలో



జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో నిర్మిస్తున్న నూతన భవనం భవిష్యత్తులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలవనుంది. ఈ భవనం ద్వారా ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రదాన అవగాహనా కార్యక్రమాలు, నేత్రదాన సేకరణ కేంద్రం, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, మహిళలకు, యువత కు స్వయం ఉపాధి శిక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. సమాజ సేవే లక్ష్యంగా సేవాసమితి చేపట్టిన నూతన భవన నిర్మాణానికి కొమెర హరినాథ్ అందించిన రూ.20 వేల ఆర్థిక సహాయం ఎంతో విలువైనదని తెలిపారు. సేవా కార్యక్రమాల కోసం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల నిర్వహణకు సొంత భవనం ఎంతో అవసరమని, ఈ నిర్మాణం పూర్తయితే మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా ప్రజలకు చేరువ చేయడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు, సేవాభిమానులు తమకు తోచిన విధంగా సహకరించి ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాజు విజ్ఞప్తి చేశారు. సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితికి కొమెర హరినాథ్ అందించిన విరాళం మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 08 నవంబరు 2026

ముందస్తు గుర్తింపు తో నోటి క్యాన్సర్ నివారణ సాధ్యం



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

నోటి క్యాన్సర్ వ్యాధి పై అవగాహన మరియు ముందస్తుగుర్తింపుతో నోటి క్యాన్సర్ వివారణ సాధ్యమని సి.కె.ఎస్ తేజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ 2 రీసెర్చ్ కళాశాల రీడర్ యం. శరీష రావు తెలిపారు. శనివారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఎన్. ఎస్. ఎస్ యూనిట్ మరియు ఐ క్యు ఏసి ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన ధినోత్సవాన్ని పురిస్కరించుకొని నోటి క్యాన్సర్ ఫై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి శీరోష రావు ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిరీష రావు మాట్లాడుతూ నోటి క్యాన్సర్ వ్యాధి నివారణ, సకాలంలో చికిత్స పొందడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారుఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ఎన్. ఎస్.ఎస్ కో- ఆర్డినేటర్ శరవది కుమార్, బోధని సిబ్బంది, విద్యార్థిని విద్యార్థం పాల్గొన్నారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



ఎస్. వి. ఏ. ప్రభుత్వ కళాశాల, శ్రీకాళహస్తిలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.. నవంబర్ ఒకటవ తేదీ నుండి నవంబర్ 7వ తేదీ వరకు ఒక వారం రోజులు పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాలను నిర్వహించారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాలను బ్రిక్స్ కూటమి అని అంటారని,ఈ బ్రిక్స్ కూటమి దేశాలు సుస్థిర జీవనశైలికి పెంపొందించడానికి సమాజంలో అవగాహన కల్పించే ఉద్దేశంతో వారోత్సవాలను నిర్వహించడానికి పూనుకున్నారు.. ఈ సందర్భంగా కళాశాల చేసినటువంటి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల పొదుపు, కాలుష్య నియంత్రణ, బాధ్యతాయుతమైన వినియోగం, చెట్లను పెంచడం పర్యావరణాన్ని పరిరక్షించడం,నీటిని విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపు చేయడం, ప్రజా రవాణాను ప్రోత్సహించడం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రకృతికి హాని కలిగించకుండా భవిష్యత్ తరాలకు అవసరమైన వనరుల ను అందుబాటులో ఉండేటట్లు మన జీవన శైలి విధానాన్ని మార్చుకోవడమే సుస్థిర జీవనశైలి ప్రత్యేకత అని ఇతర వక్తలు తెలిపారు.. సుస్థిర జీవనశలి వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ టి. సుధీర్, డాక్టర్ టి. గంగారాం, డాక్టర్ సతీష్, డాక్టర్ సునీత తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి, సమాజ సేవ చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

విద్యార్థులు చదువుతో పాటు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి సేవాభావం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత పిలుపునిచ్చారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 77వ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కాసా గార్డెన్‌లోని గురుకుల పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ వ్యవస్థాపకుడు బేడన్ పావెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో దోహదపడుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. రోవర్ స్కౌట్ లీడర్ టి. రమేష్ బాబు మాట్లాడుతూ స్థానికంగా జరిగే సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. స్కౌట్ మాస్టర్ జి. విజయకుమార్ సంస్థ స్థాపన, లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు షేక్ అజారుద్దీన్, శివప్రసాద్, చంగల్ రాయులు, గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట జడ్పీటీసీ ఎన్నికల్లో వికసించిన కమలం.. బీజేపీ అభ్యర్థి తేజోవతి విజయం

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగారి సుజాతపై 324 ఓట్ల మెజారిటీతో గెలుపు.రేణిగుంట మండల జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి జీపాలెం తేజోవతి విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగారి సుజాతపై 324 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మండలంలోని మొత్తం 12 కౌంటింగ్ టేబుళ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు వివరాల ప్రకారం బీజేపీ అభ్యర్థి జీపాలెం తేజోవతికి 17,896 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగారి సుజాతకు 17,572 ఓట్లు లభించాయి. దీంతో 324 ఓట్ల ఆధిక్యంతో తేజోవతి విజయం సాధించారు.



ప్రకృతి సాగులో స్ఫూర్తి శిఖరం..

'పారిశ్రామికవేత్త'గా ఎదిగిన గంగావేణు

ప్రజా భూమి ప్రతినిధి వాకాడు

భారతీయ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగంలో నేడు రైతులు కేవలం సాగుదారులుగానే కాకుండా, నిర్ణేతలుగా, సఫలీకృతులైన గ్రామీణ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. రసాయన సాగు తెచ్చిపెట్టిన ఆర్థిక సంక్షోభం, పెట్టుబడి వ్యయం పెరిగిపోవడం వల్ల వచ్చిన నష్టాల నుండి బయటపడటానికి ప్రకృతి వ్యవసాయమే ఏకైక ప్రత్యామ్నాయమని, అప్పుల నిరాశ నుండి కోటి ఆశలతో పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఇంగిలాల గంగావేణు ప్రయాణం, ప్రకృతి వ్యవసాయం ద్వారా సన్న, చిన్నకారు రైతులు ఆర్థికంగా, సామాజికంగా ఎలా సాధికారత పొందవచ్చో నిరూపించే ఒక ఆదర్శవంతమైన విజయగాథ!

తిరువతి జిల్లా, వాకాడు మండలం, రావిగుంటపాలెం గ్రామానికి చెందిన ఇంగిలాల గంగావేణు కేవలం పదవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న ఆయనకు 10 ఏళ్ల వ్యవసాయ అనుభవం ఉంది. గతంలో రసాయనిక పద్ధతుల్లో సాగు చేస్తూ విపరీతమైన పెట్టుబడి ఖర్చులు, పురుగుమందుల వాడకం మరియు కుటుంబ అవసరాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు.

ఆర్థిక ఇబ్బందులతో ప్రకృతి వ్యవసాయంలోకి అడుగు..

ప్రకృతి వ్యవసాయంలోకి మారడానికి ముందే దాదాపు రూ. 2 లక్షల అప్పుల భారాన్ని మోయాల్సి వచ్చింది. ఈ క్రమంలో 2020లో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సి ఆర్ పి) ద్వారా 'ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం' (ఏ పీ సీ ఎన్ ఎఫ్) గురించి తెలుసుకున్న రైతు, భూసార పరిరక్షణ, పెట్టుబడి వ్యయం తగ్గడం, నాణ్యమైన ఆహార ఉత్పత్తి మరియు వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం వంటి అంశాలకు ఆకర్షితులై ప్రకృతి సాగు వైపు అడుగులు వేశారు. ప్రస్తుతం తనకున్న 2.0 ఎకరాల భూమిని పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తూ, 12 దేశీ ఆవులను పెంచుతున్నారు. 2022 నాటికి ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్ల తయారీపై పూర్తి అవగాహన పెంచుకున్న ఆయన, రైతులకు నాణ్యమైన జీవ ఎరువులు, కషాయాలు ఒకేచోట అందుబాటులో ఉండాలనే ఆలోచనతో బయో





ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ (బీ ఆర్ సీ) ను స్థాపించాలని నిర్ణయించుకున్నారు. అనంతరం 2023లో శ్రీనిధి మరియు ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం(పీ ఎం ఎఫ్ ఎం ఈ) మద్దతుతో సుమారు రూ. 2 లక్షల పెట్టుబడితో బీ ఆర్ సీ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.

బీ ఆర్ సీ కేంద్రం ఏర్పాటుతో పారిశ్రామికవేత్త ప్రారంభంలో డ్రమ్ములు, కషాయాల పాత్రలు, తార్పాలిన్ పట్టలు, డిజిటల్ త్రాసు, ప్యాకింగ్ బాటిళ్లు వంటి వసతులను సమకూర్చుకున్నారు. ఆరంభంలో దేశీ ఆవు మూత్రం లభ్యత తక్కువగా ఉండటం, బ్రాండింగ్/స్టిక్కరింగ్ సౌకర్యం లేకపోవడం వంటి సవాళ్లు ఎదురైనప్పటికీ పట్టుదలతో అధిగమించారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్ సీజన్‌కు గాను తన బీ ఆర్ సీ కేంద్రం ద్వారా 7,000 కిలోల ఘనజీవామృతం, 3,500 లీటర్ల ద్రవజీవామృతం, 600 లీటర్ల దశపర్ణి కషాయం, 600 లీటర్ల బ్రహ్మాస్త్రం, 250 లీటర్ల చేప-బెల్లం ద్రావణం మరియు 250 లీటర్ల ఎగ్-అమైనో యాసిడ్ లను తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచారు. వీటితో పాటు ప్రకృతి సాగు ద్వారా పండించిన ఉత్పత్తులతో రాగి పిండి, రసాయన రహిత మిరప పొడి, బియ్యం, మినుముల పొడి, సాంప్రదాయ పచ్చళ్లు, కారప్పొడులు, గానుగ వేరుశెనగ నూనె వంటి విలువ జోడించిన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. స్థానికంగా లభించే రాగులతో చేసే రాగి పిండికి, మిరప పొడికి మార్కెట్లో విశేష ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా రైతుల సౌకర్యార్థం స్ప్రేయర్లు, డ్రమ్ములు, పట్టలను అద్దె ప్రాతిపదికన అందిస్తూ 6 గ్రామాలలోని సుమారు 1,250 మంది రైతులకు సేవలు అందిస్తున్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే (ప్రీ మాన్సూన డ్రై సోయింగ్(పీ ఎం డీ ఎస్) విత్తనాలు మరియు బయో-ఇన్పుట్లు సకాలంలో గ్రామంలోనే లభిస్తుండటంతో స్థానిక రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా సాగు వ్యయం గణనీయంగా తగ్గింది.

ఆదాయ వనరుగా ప్రకృతి వ్యవసాయ నమూనాలు

ఆర్థికంగా పరిశీలిస్తే, గంగావేణు గారు తన 2.0 ఎకరాలలో అవలంబిన్తున్న విభిన్న సాగు నమూనాలు అద్భుతమైన లబ్ధి-వ్యయ నిష్పత్తిని ఇస్తున్నాయి. ఆయన అమలు చేస్తున్న ఎనీ టైం మనీ(ఏ టి ఎం) నమూనాలో ప్రతి నెలా రూ. 2,000 పెట్టుబడికి రూ. 11,000 ఆదాయం వస్తుండగా, రూ. 9,000 నికర లాభంలభిస్తుంది. అలాగే ఏ -- గ్రేడ్ పంటల నమూనా ద్వారా నెలకు రూ. 3,000 పెట్టుబడికి రూ. 8,000 ఆదాయం లభిస్తూ, రూ. 5,000 నికర లాభం సాధిస్తున్నారు. రబీ సీజన్ లో చేపట్టిన సాంప్రదాయ వరి సాగు (స్థానిక 37 రకం) లో రూ. 18,000 పెట్టుబడికి రూ. 52,000 స్థూల ఆదాయం, రూ. 34,000 నికర లాభం లభిస్తోంది. ఎకరాకు 1,200 కిలోల దిగుబడి సాధిస్తున్నారు.



ది. ఇక బీ ఆర్ సి కేంద్రం వ్యాపారం లో ఖరీఫ్ సీజన్ లో బయో-ఇన్పుట్ల విక్రయం ద్వారా రూ. 55,000 పెట్టుబడికి రూ. 1, 45,000 స్థూల ఆదాయం సాధించగా, రూ. 90,000 నికర లాభం నమోదైంది. ఈ బీ ఆర్ సీ కేంద్రం ద్వారా ప్రస్తుతం నెలకు సగటున రూ. 48,000 వర్తకం జరుగుతుండగా, అన్ని ఖర్చులు పోను నెలకు రూ. 28,000 నికర లాభంతో సంవత్సరానికి సుమారు రూ. 3.5 లక్షల వరకు స్థిర ఆదాయం ఆర్జిస్తున్నారు.

రైతులను మార్చడంలో కృషి

ప్రస్తుతం పీ ఎం డీ ఎస్ విత్తనాల సేకరణ, వ్యూహాత్మక మార్కెటింగ్, క్వాలిటీ ప్యాకింగ్ కోసం బార్‌కోడింగ్ మరియు వాక్యూమ్ ప్యాకింగ్ మిషన్ల కొరత వంటి సవాళ్లు ఉన్నప్పటికీ అధికారుల సహకారంతో వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రకృతి సాగు వైపు ప్రోత్సహించి వారికి పౌష్టికాహార భద్రత కల్పించడమే తన ఆశయమని చెబుతున్నారు. "ఇతరుల దగ్గర ఉద్యోగులుగా పనిచేసే కంటే, మనమే బీ ఆర్ సి వంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని యజమానులుగా మారాలి. లక్షల్లో వ్యాపారం చేస్తూనే, సమాజానికి, తోటి రైతులకు విషరహిత ఆహారాన్ని అందించే ప్రకృతి సేవా భాగస్వాములు కావచ్చు" అని ఆయన యువతకు పిలుపునిస్తున్నారు. భవిష్యత్తులో 0.50 ఎకరాల విస్తీర్ణంలో అధునాతన మౌలిక వసతులతో కూడిన బీ ఆర్ సీ ని ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున జీవ ఎరువులు, బయోచార్ తయారీ మరియు మినీ రైస్ మిల్ యూనిట్‌ను స్థాపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. "ప్రకృతి వ్యవసాయ రంగంలో ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారడం నాకు ఎంతో ఆత్మసంతృప్తిని, సమాజంలో గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టింది" అని గంగావేణు గర్వంగా చెబుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు చట్టాలు, హక్కులపై అవగాహన

లీగల్ సర్వీసెస్ వారోత్సవాల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు, ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న లీగల్ సర్వీసెస్ వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తిలోని రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు గరికిపాటి రమేష్, రాజేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం కార్మికులకు న్యాయ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు వారి చట్టాలు, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. సదస్సు అనంతరం కార్మికులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996లో ప్రవేశపెట్టిన భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం ద్వారా కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి అనేక ప్రయోజనాలు



కల్పించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత వికలాంగత్వం సంభవించినా బాధిత కార్మికులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక, బీమా సహాయం అందుతుందని వివరించారు.అలాగే కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సహాయం, మహిళా కార్మికులకు ప్రసూతి ప్రయోజనాలు, కార్మికుల పిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందన్నారు. ఎత్తైన భవనాలపై పనిచేసే సమయంలో హెల్మెట్లు, సేఫ్టీ బెల్టులు తదితర రక్షణ పరికరాలను యాజమాన్యాలు తప్పనిసరిగా అందించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో సుప్రీంకోర్టు సైతం పలు కీలక ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు.వేతనాల చెల్లింపులో సమస్యలు ఎదురైనా, పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కాంట్రాక్టర్లు నష్టపరిహారం చెల్లించకపోయినా కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ఉచిత న్యాయ సలహాలు, న్యాయవాది సేవలు పొందవచ్చని తెలిపారు. మహిళా కార్మికులు సహా ప్రతి ఒక్కరూ తమకు అన్యాయం జరిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందే హక్కు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. అలాగే శ్రీకాళహస్తి కోర్టు ప్రాంగణంలో ఉచిత న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం అందుబాటులో ఉందని, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వారు అక్కడి అధికారులను లేదా పారా లీగల్ వాలంటీర్లను సంప్రదించాలని తెలిపారు. కార్మికులు తమ సమస్యలను వాలంటీర్ల దృష్టికి తీసుకువస్తే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తగిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని న్యాయవాదులు వివరించారు.

మహిళా సిబ్బందికి రక్షణ కల్పించండి :సీఐటీయూ

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వరాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సెక్యూరిటీ సిబ్బందికి రక్షణ కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య డిమాండ్ చేశారు. మహిళా సిబ్బందిపై కొందరు పురుష సూపర్వైజర్లు మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఐదుగురు మహిళలు ఇదే విషయంపై ఆలయ ఈవోకు ఫిర్యాదు చేసినా విచారణ జరగలేదని తెలిపారు. తాజాగా శుక్రవారం మరో మహిళా సిబ్బంది సూపర్వైజర్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ సోషల్ మీడియాలో ఆరోపించడాన్ని ప్రస్తావించారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, మహిళా సిబ్బందికి భద్రతతో కూడిన పని వాతావరణం కల్పించాలని, వేధింపులకు పాల్పడేవారిపై చర్యలుతీసుకోవాలని గురవయ్య కోరారు.

జడ్పీటీసీ ఎన్నికల్లో బత్తల వెంకట శివమ్మ ఘన విజయం

- 19,203 ఓట్ల మెజారిటీతో గెలుపు.. వైసీపీ శ్రేణుల్లో సంబరాలు

ప్రజాభూమి, వేంపల్లె



జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మ 19,203 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడంతో వేంపల్లె మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవిపై భారీ మెజారిటీతో గెలుపొందడంపై వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డిని కలిసి వైసీపీ నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజ్ కుమార్, బ్రహ్మయ్య, అంజి, ఆంజనేయులు, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో అద్భుత నమూనాలు

- ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో అద్భుతమైన నమూనాలను తయారు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులతో పలు నమూనాలను తయారు చేయించి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం మేడమ్ క్యూరీ జయంతి సందర్భంగా ఆమె సేవలను, సర్ సి.వి. రామన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు ఎ. కుమార్ రాజా, కె. జనార్ధన, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు
9
ఆదివారం 08 నవంబరు 2026

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం - వ్యాధుల నివారణపైఅవగాహన

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు అత్తూరు పంచాయతీ అమ్మవారిపట్టెడ గ్రామంలో నిర్వహించిన 104 ఫిక్స్‌డ్ డే నెలవారీ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు పాల్గొని, వైద్య సేవల కోసం హాజరైన గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలకు పరిశుభ్రత ఆవశ్యకత, టీబీ ముక్త్ భారత్ అభియాన్, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, ఇతర సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి తొట్టెలు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ దోమల లార్వా వృద్ధిని అరికట్టాలని కోరారు. అదేవిధంగా వర్షాకాలం, వాతావరణ మార్పుల నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, పచ్చకామెర్లు, డయేరియా వంటి అంటువ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యులు సూచించిన ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 5-6, 10-11 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు డి పి టి, టిడి వాక్సిన్ లు వేయడం జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన పరిసరాలు, వ్యక్తిగత జాగ్రత్తలు, సకాలంలో వైద్య పరీక్షల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని హెల్త్ సూపర్వైజర్ కామరాజు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుకన్య, ఎమ్ఎల్హెచ్పీ మోనికాసుమ,104 సిబ్బంది ఆశాకార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు బడిఈడు పిల్లలు కూడా పాల్గొన్నారు.

ఆహార తయారీలో నాణ్యత, భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

- మహిళా స్వయం సహాయక సంఘాలు నాణ్యమైన ఆహార ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలి-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత, భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలోని రైజ్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలపై నిర్వహిం చిన ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్‌లో కలెక్టర్ ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఆహార ఉత్పత్తులు నాణ్యతతో పాటు వినియోగదారులకు పూర్తి భద్రత కల్పించే విధంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పొందవచ్చని తెలిపారు. ఆహార ఉత్పత్తుల తయారీ, ప్యాకేజింగ్, మార్కెటింగ్ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. వర్క్‌షాప్‌లో ఫుడ్ సేఫ్టీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు లాస్య, జయలలిత మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల తయారీలో వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిసరాల శుభ్రత, నాణ్యమైన ముడి సరుకుల ఎంపిక, శుభ్రమైన నీటి వినియోగం, ఆహార పదార్థాల నిల్వ, ప్యాకేజింగ్ వంటి అంశాలను వివరించారు. ఆహార తయారీ నుంచి వినియోగదారులకు చేరే వరకు ప్రతి దశలోనూ పరిశుభ్రత ప్రమాణాలను పాటించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ ఎన్ వి నాంచారరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు ఆహార ఉత్పత్తుల తయారీలో అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులు, నాణ్యతా ప్రమాణాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. రైజ్ కేంద్రం ద్వారా మహిళల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించడంతో పాటు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎ.ఎస్.డి.డి. ఓటర్లకు మరో అవకాశం

-అర్హులైన ఓటర్లు నవంబర్ 30న ప్రచురించే తుది జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఎ.ఎస్.డి.డి. (గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు, ద్వంద్వ నమోదైనవారు) కేటగిరీల కింద పేర్లు తొలగించబడిన అర్హులైన ఓటర్లకు నవంబర్ 30న ప్రచురించే తుది జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఎ.ఎస్.డి.డి. ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఈఆర్వో కార్యాలయాలతో పాటు సంబంధిత వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. బీఎల్ఓల ద్వారా పాక్షికంగా పూరించిన ఫారాలు పంపిణీ చేస్తారని, పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఈసీఐనెట్ ద్వారా కూడా ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.నివాసం మారని ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనుబంధం-బి డిక్లరేషన్‌ను పూరించి బీఎల్ఓ లేదా ఈఆర్వోకు సమర్పించాలని, లేదా ఆన్‌లైన్‌లో అందజేయవచ్చన్నారు. రాష్ట్రంలోనే నివాసం మార్చినవారు ఫారం-8 అవసరం లేకుండా ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనుబంధం-సి , కొత్త చిరునామా ధ్రువీకరణ పత్రాలను నూతన నియోజకవర్గ ఈఆర్వో లేదా ఏఈఆర్వోకు సమర్పించాలని సూచించారు. నిరాశ్రయుల విషయంలో బీఎల్ఓ విచారణ నివేదికనే ధ్రువీకరణగా పరిగణిస్తారని తెలిపారు.ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, దరఖాస్తు ఆమోదం పొందితే పాత ఎపిక్ నంబరే కేటాయించబడుతుందని కలెక్టర్ వివరించారు. అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలతో దరఖాస్తు సమర్పించి, నవంబర్ 30న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదయ్యేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు.

తొండవాడ ఎంపీటీసీగా కూటమి అభ్యర్థి భువనేశ్వరి ఘన విజయం: 431 ఓట్ల భారీ మెజారిటీతో 'సైకిల్' జయకేతనం!

ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డి, వినీల్ లకు కృతజ్ఞతలు తెలిపిన నూతన ఎంపీటీసీ భువనేశ్వరి

ఎన్నికల డిక్లరేషన్ ఫారంతో ఎమ్మెల్యేతో కలిసి సంబరాలు చేసుకున్న కూటమి శ్రేణులు

తొండవాడ, వెంకటాపురం, రాయలపురం ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల శ్రమే ఈ గెలుపునకు పునాది

తొండవాడ యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడిన గ్రామస్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థిని భువనేశ్వరి తిరుగులేని ఘన విజయం సాధించారు. శనివారం వెల్లడైన ఓట్ల లెక్కింపు ఫలితాల్లో ఆమె తన సమీప ప్రత్యర్థిపై 431 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఫలితం వెలువడిన వెంటనే ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని (డిక్లరేషన్ ఫారమ్) అందుకున్న కూటమి నేతలు, గ్రామస్తులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబానికి కృతజ్ఞతల వెల్లువ:

విజయానంతరం నూతన ఎంపీటీసీ భువనేశ్వరి, స్థానిక కూటమి నాయకులు నేరుగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానిని చేరుకున్నారు. ఎన్నికల డిక్లరేషన్ ఫారాన్ని ఎమ్మెల్యే చేతుల్లో ఉంచి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి, కుమార్తె పులివర్తి వినీలలకు శాలువాలు కప్పి భువనేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మా యాదవులపై, మా గ్రామంపై సంపూర్ణ నమ్మకంతో నామినేషన్ వేయించి.. ప్రచారంలో స్వయంగా వెన్నంటి నిలిచి నా గెలుపునకు నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నకు, మహిళా పక్షపాతి పులివర్తి సుధారెడ్డి అక్కకు, వినీల్ కు జీవితాంతం రుణపడి ఉంటాం" అని ఆమె భావోద్వేగంతో పేర్కొన్నారు.

ప్రజల నమ్మకానికి, కార్యకర్తల త్యాగానికి దక్కిన విజయం:

ఈ విజయం తన వ్యక్తిగత విజయం కాదని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబానికి, రేయింబవళ్లు కష్టపడిన కూటమి సైనికులకు దక్కిన విజయమని భువనేశ్వరి స్పష్టం చేశారు. "ఎన్నికల్లో నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన తొండవాడ, వెంకటాపురం, రాయలపురం గ్రామాల ప్రజలకు, కూటమి కార్యకర్తలకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ముఖ్యంగా తొండవాడ యాదవులకు సమాజంలో సముచిత గుర్తింపు, గౌరవాన్ని కల్పించిన ప్రతి గ్రామస్తుడికి పేరుపేరు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే నాని సహకారంతో పరిష్కరించి తొండవాడను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను" అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొండవాడ, పరిసర గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకులు ఎస్. నాగలక్ష్మి

- కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన

- ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచన

- పారదర్శకంగా, నిష్పక్షపాతంగా లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

మైలవరం లక్కిరెడ్డి లక్ష్మిరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం కొనసాగుతున్న మైలవరం, రెడ్డిగూడెం మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు (జనరల్ అబ్జర్వర్) ఎస్. నాగలక్ష్మి ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటింగ్ టేబుళ్లను సందర్శించి, ఓట్ల లెక్కింపు జరుగుతున్న తీరును పరిశీలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయక సిబ్బంది విధుల నిర్వహణ, బ్యాలెట్ పత్రాల వర్గీకరణ,ఓట్ల లెక్కింపు విధానాలను అడిగి తెలుసుకున్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, అధికారులకు ఎన్నికల ఏజెంట్లకు కల్పించిన సౌకర్యాలు, కౌంటింగ్ హాళ్లలో నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియపై సందేహాలు, అభ్యంతరాలు తలెత్తకుండా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమైన దశ అని, ఈ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు అధికారులకు దిశానిర్దేశం చేశారు.పరిశీలకులు వెంట విజయవాడ ఆర్డీవో వెన్నెల శీను తదితరులు ఉన్నారు.

పాకాల జడ్పిటిసి'గా నంగా పద్మజా రెడ్డి..

రెండు పర్యాయాలు జడ్పిటిసిగా ఎన్నికయిన మొదటి వ్యక్తిగా రికార్డ్ సృష్టించిన నంగా పద్మజా రెడ్డి..

ప్రజా భూమి ప్రతినిధి,పాకాల:(చంద్రగిరి)



తిరువతి జిల్లా జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల జడ్పిటిసి'గా తెలుగుదేశం పార్టీకి చెందిన నంగా పద్మజా రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం తిరువతి గోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన పాకాల జడ్పిటిసి ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఆమె వైఎస్ఆర్ పార్టీకి చెందిన శ్రీ లేఖ పై 5023 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికలలో పోటీ చేసిన పద్మజా రెడ్డికి 17,365 ఓట్లు రాగా,వైఎస్ఆర్ సీపీ తరపున ఎన్నికలలో పోటీ చేసిన శ్రీలేఖ కు 12,342 ఓట్లు వచ్చాయి.దీంతో నంగా పద్మజా రెడ్డి పాకాల జెడ్పిటిసిగా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు.గత ఎన్నికలలో జడ్పిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికయి 2021-2026 వరకు జడ్పిటిసిగా పనిచేసారు.ప్రస్తుత ఎన్నికల్లో మరలా పోటీ చేసి విజయం సాధించి పాకాల లో వరుసగా రెండు పర్యాయాలు జడ్పిటిసిగా ఎన్నికయిన మొదటి వ్యక్తిగా రికార్డ్ సృష్టించారు.

భార్యాభర్తలిద్దరూ ఎంపీటీసీలుగా.. ఆలం దంపతుల అరుదైన ఘనత!

ఓటమి ఎరుగని ఆలం శిరీషకు మరో విజయం..

చామలూరు ఎంపీటీసీగా గెలుపు

బొందలవాడ ఎంపీటీసీగా భర్త ఆలం వెంకట నరసనాయుడు ఏకగ్రీవం..

ప్రజా భూమి నార్పల



నార్పల మండల రాజకీయాల్లో ఆలం దంపతులు ప్రత్యేక గుర్తింపు చాటుకున్నారు. భార్యాభర్తలిద్దరూ ఎంపీటీసీలుగా ఎన్నిక కావడం మండలంలో ఆసక్తి కరంగా మారింది. బొందలవాడ ఎంపీటీసీ స్థానానికి ఆలం వెంకట నరసనాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఆయన భార్య ఆలం శిరీష చామలూరు ఎంపీటీసీగా విజయం సాధించారు. దీంతో ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ప్రజాప్రతినిధులుగా ఎంపీటీసీ స్థానాల్లో నిలవడం విశేషంగా నిలిచింది.

వరుస విజయాలతో ఓటమి ఎరుగని నేతగా ఆలం శిరీష - ఆలం శిరీష రాజకీయ ప్రస్థానంలో వరుస విజయాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. గతంలో బొందలవాడ సర్పంచ్‌గా, అనంతరం నార్పల మండల జడ్పీటీసీగా ఎన్నికైన ఆమె, తాజాగా జరిగిన ఎన్నికల్లో చామలూరు ఎంపీటీసీగా మరోసారి విజయం సాధించారు. ఇలా పోటీ చేసిన ప్రతి ఎన్నికలోనూ విజయం సాధిస్తూ ఓటమి ఎరుగని ప్రజాప్రతినిధిగా తన ప్రత్యేకతను చాటుకున్నారు.భార్య ఎన్నికల్లో గెలుపొందడం, భర్త ఏకగ్రీవంగా ఎంపీటీసీ కావడంతో ఆలం దంపతుల విజయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ ఎంపీటీసీలుగాఎన్నికకావడం ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

శాశ్వత నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

- భక్తులకు నిరంతరం అన్నప్రసాదం అందించాలనే దంపతుల సంకల్పం

ప్రజాభూమి, చక్రాయపేట



గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లెకు చెందిన దేవర్ల శ్రీనివాసులు రెడ్డి, ఆయన సతీమణి తేజోవతి దంపతులు రూ.లక్ష ఆర్థిక సహకారం అందజేశారు. భక్తులకు నిరంతరం అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు దంపతులు తెలిపారు. ఈ మేరకు రూ.లక్ష చెక్కును ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలైన దంపతులను ఆలయ చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆలయ చైర్మన్ వెంకటస్వామి మాట్లాడుతూ శాశ్వత నిత్యాన్నదాన పథకానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించడం అభినందనీయమన్నారు. మరింత మంది భక్తులు ముందుకు వచ్చి అన్నదాన పథకంలో భాగస్వాములు కావాలని కోరారు. అన్నదాన సేవలో భాగస్వాములై శ్రీ వీరాంజనేయ స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

ప్రజాభూమి
జనరల్ 10
ఆదివారం 8 నవంబర్ 2026

పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి

ప్రజా భూమి ప్రతినిధి. చాట్రాయి.

నరసింహారావు పాలెం, చాట్రాయి మండలంలో ఉద్యాన అధికారిని, ఆర్ హేమ మిరప పంటలను శనివారం సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ వర్షాల అనంతరం చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు. పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే బ టీయటకు పంపించే ఏర్పాటు చేయాలి అని అన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి. ఉరకెత్తి తలలు వాల్సినట్లయితే వెంటనే తీరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా కలిపి ద్రవాన్ని వారంలో రెండుసార్లు పిచికారి చేయాలి. వడలిన మొక్కలకు లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపి ద్రావణం పిచికారి చేయాలి. ఇనుప దాతులోపంతో మొక్కలు పాలిపోయినట్లయితే 10 లీటర్ల నీటికి 50 గ్రాముల అన్న బేధితో పాటు ఒక నిమ్మ చెక్కరసం కలిపి పిచికారి చేయాలి.

నేల అడుగుకు వచ్చిన వెంటనే గొర్రెతో అంతర కృషి చేయాలి

మొక్కలు తేరుకున్న తర్వాత స్థూల పోషకాల మిశ్రమాన్ని 5 గ్రాములు లీటర్ నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాములు లీటర్ నీటికి ఒకదాని తర్వాత ఒకటి, వారం రోజుల వ్యవధిలో రెండు నుండి మూడుసార్లు పిచికారీ చేయాలి అన్నారు. బ్యాక్టీరియా ఆకుమచ్చ, కానోఫ్రా వంటి తెగుళ్లు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30 గ్రాములకు కాపరాక్సి క్లోరైడ్



మరియు ఒక గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ కలిపిన ద్రావణం పిచికారీ చేసి వీటి వ్యాప్తిని అరికట్టాలి అని ఉద్యాన అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో కూటమి విజయదుందుభి

టీడీపీకి తిరుగులేని ఆధిక్యం!

- 18 ఎంపీటీసీ స్థానాల్లో 11 టీడీపీ, 2 జనసేన కైవసం.. జడ్పీటీసీగా వీరభక్తిని జోషిబాబు విజయం

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల పరిషత్ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. శనివారం నూజివీడులోని సారథి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో మండలంలోని 18 ఎంపీటీసీ స్థానాలకు గాను తెలుగుదేశం పార్టీ 11 స్థానాలను కైవసం చేసుకోగా, కూటమి భాగస్వామ్య జనసేన రెండు స్థానాల్లో విజయం సాధించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలకే పరిమితమైంది. ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. మొత్తంగా కూటమి 13 ఎంపీటీసీ స్థానాలను దక్కించుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదే ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన వీరభక్తిని జోషిబాబు సైతం విజయం సాధించడంతో కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఫలితాలతో ఆగిరిపల్లి మండలంలో కూటమి తన రాజకీయ బలాన్ని మరోసారి చాటుకుంది.

ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి జయకేతనం



- టీడీపీ 9, జనసేన 3, బీజేపీ 1.. వైసీపీకి 2 స్థానాలు
- జెడ్పీటీసీగా జనసేన అభ్యర్థి కొక్కిరిగడ్డ అనంతలక్ష్మి విజయం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించా రు. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాల్లో తాడిపూడి స్థానాన్ని ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి ఏకగ్రీవంగా దక్కించుకోగా, మిగిలిన స్థానాల్లో టీడీపీ 9, జనసేన 3, బీజేపీ 1, వైసీపీ 2 స్థానాల్లో విజయం సాధించాయి. జెడ్పీటీసీగా జనసేన అభ్యర్థి కొక్కిరిగడ్డ అనంతలక్ష్మి గెలుపొందారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల్లో తాళ్లపూడి నుంచి నామన రవికుమార్, గుండుబోగుల దుర్గా నాగిని, ప్రక్కిలంక నుంచి దేరా పద్మ, గజ్జరం నుంచి ఎల్లిన శ్రీనివాసరావు, అన్నదేవరపేట-1 నుంచి చెవ్వూరి రాము, అన్నదేవరపేట-2 నుంచి కొత్తపల్లి సునీత, పోచవరం నుంచి ఉప్పలపాటి నాగలీల, వేగేశ్వరపురం-1 నుంచి చదలవాడ గన్నెమ్మ, వేగేశ్వరపురం-2 నుంచి ఇందుగుల జయ వరలక్ష్మి, బల్లిపాడు నుంచి పూజారి శివపార్వతి, పెద్దేవం-1 నుంచి కల్లూరి సుబ్రహ్మణ్యం, పెద్దేవం-2 నుంచి గెద్దం పద్మ, మలకపల్లి-1 నుంచి గెద్దం వేగులయ్య, మలకపల్లి-2 నుంచి గెద్దం చినబాబు ఉన్నారు.

కూటమిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థులను ఘన మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు, ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి భర్త నామా కొండబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన పేర్కొన్నారు.

పార్టీని నమ్ముకున్న నాయకుడికి కార్యకర్తల అండ

- భరతనాపల్లి ఎంపీటీసీగా దంతులూరి శివరామచంద్రరాజు విజయం



ప్రజా భూమి రాజవొమ్మంగి

పార్టీని నమ్ముకుని కష్టకాలంలోనూ కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడికి కార్యకర్తలు ఏ విధంగా మద్దతుగా నిలుస్తారో భరతనాపల్లి ఎంపీటీసీ ఎన్నికల ఫలితం మరోసారి చాటిచెప్పింది. రాజవొమ్మంగి మండలం భరతనాపల్లి పంచాయతీ ఎంపీటీసీ స్థానంలో దంతులూరి శివరామచంద్రరాజు విజయం సాధించారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పార్టీనే నమ్ముకుని, పార్టీ కోసం పనిచేస్తూ, కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన నాయకుడిగా ఆయనకు స్థానికంగా గుర్తింపు ఉంది. పదవులు, రాజకీయ పరిస్థితులతో సంబంధం లేకుండా పార్టీకి కట్టుబడి ఉంటూ కార్యకర్తలకు అండుబాటులో ఉండటం ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రత్యేకతగా నిలిచింది.ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో కార్యకర్తలు ఆయనకు అండగా నిలిచి విజయానికి కృషి చేశారు. ఒక నాయకుడు కార్యకర్తలను నమ్ముకుంటే, కార్యకర్తలు కూడా అదే నాయకుడి వెనుక నిలబడతారనే విషయాన్ని భరతనాపల్లి ఫలితం స్పష్టం చేసింది. ఈ విజయం కేవలం ఒక ఎన్నికల ఫలితంగానే కాకుండా నాయకుడికి, కార్యకర్తలకు మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది

దీపావళి సామాగ్రి దుకాణాలకు అనుమతులు ఉన్నాయా?



- రాజవొమ్మంగిలో టపాసుల విక్రయాలపై ప్రజల్లో సందేహాలు
- సామాన్యులకు అందుబాటులో ధరలు ఉంటాయా?

ప్రజా భూమి రాజవొమ్మంగి

దీపావళి పండుగ సమీపిస్తుండటంతో రాజవొమ్మంగి మండల కేంద్రంలో బాణసంచా విక్రయాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుంచే వ్యాపారులు టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే ఈ దుకాణాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు మంజూరయ్యాయా? ఎన్ని దుకాణాలకు లైసెన్సులు ఇచ్చారు? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న దుకాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేశారా? అనే అంశాలపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు దీపావళి సామగ్రి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంటాయా? ప్రతి ఒక్కరూ తమ స్థోమతకు అనుగుణంగా టపాసులు కొనుగోలు చేయగలరా? అన్నది కూడా ప్రశ్నగా మారింది. ధరల విషయంలో వినియోగదారులకు స్పష్టత ఉండేలా విక్రయదారులు ధరల పట్టికలు ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. పండుగ వేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు దుకాణాల అనుమతులు, భద్రతా ఏర్పాట్లు, విక్రయాల తీరును పరిశీలించి వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు

ప్రత్తిపాడులో కూటమి అభ్యర్థుల హవా

- యాళ్ల దంపతులకు భారీ మెజారిటీ.. మంగాదేవికి 1350, జగదీష్‌కు 1138 ఓట్ల ఆధిక్యం!

ప్రజా భూమి,ప్రత్తిపాడు:

ప్రత్తిపాడు మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థులు ఆధిక్యం కనబరుస్తున్నారు. ముఖ్యంగా యాళ్ల దంపతులు వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేసి భారీ మెజారిటీలతో విజయం సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎంపీటీసీ 3 స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన యాళ్ల మంగాదేవి 1,350 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా ఎంపీటీసీ 2 స్థానం నుంచి పోటీ చేసిన యాళ్ల జగదీష్ 1,138 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. భార్యాభర్తలిద్దరూ వేర్వేరు స్థానాల్లో విజయం సాధించడం ప్రత్తిపాడు మండలంలో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు జనసేన అభ్యర్థి కూడా 1,010 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు సమాచారం. దీంతో మండలంలో కూటమి అభ్యర్థుల



విజయాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎమ్మెల్యే సత్యప్రభ నాయకత్వంలో కూటమి అభ్యర్థులు సాధించిన విజయాలపై పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో చేసిన కృషి కూడా ఈ ఫలితాల్లో ప్రతిబింబించిందని కూటమి వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే నాలుగు ఎంపీపీ స్థానాలు, నాలుగు జడ్పీటీసీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకున్నట్లు అందిన సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల తర్వాత పరిషత్ ఎన్నికల ఫలితాలపై కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు..

నవంబర్ 5వ తేదీన జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 7వ తేదీన ప్రారంభమైంది. పెద్దాపురంలోని మహారాణి కాలేజీలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అధికారులు అనంతరం సాధారణ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టారు.

అయితే కౌంటింగ్ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. మరికొన్ని స్థానాలకు సంబంధించిన ఫలితాలు వెలువడాల్సి ఉంది. పూర్తి ఫలితాలు వెల్లడైన తర్వాతే మండలాల వారీగా పార్టీల బలాబలాలపై స్పష్టత రానుంది. ప్రస్తుతం వెలువడుతున్న ఫలితాల్లో కూటమి అభ్యర్థుల ఆధిక్యం, ముఖ్యంగా ప్రత్తిపాడు మండలంలో యాళ్ల దంపతులు సాధించిన విజయాలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. పూర్తి ఎన్నికల ఫలితాల కోసం కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.



ఏలూరు మేయర్ విజయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందనలు

ప్రజాభూమి ఏలూరు

మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధిక మెజార్టీతో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా నగర మేయర్ రెడ్డి అప్పలనాయుడు,జనసేన నాయకులు నారా శేషు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన గ్రూజ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఈ విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులోనూ ఇదే ఐక్యత, ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మేయర్ రెడ్డి అప్పలనాయుడు,నారా శేషులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ దాడి లోకేష్,నగర జనసేన అధ్యక్షుడు వీరంకి పండు, జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో కూటమి విజయంపై మంత్రి పార్థసారథి హర్షం

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులుగా పోటీ చేసి 13 మంది ఘన విజయం సాధించడంపై రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు, విజయానికి కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సమిష్టి కృషి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇదే ఐక్యత, సమన్వయం, విజయ స్ఫూర్తితో రాబోయే ఆగిరిపల్లి మండల పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని మంత్రి పార్థసారథి పిలుపునిచ్చారు.

ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణికి ఎమ్మెల్యే అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి, తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబులను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం నామా దంపతులు నియోజకవర్గ నాయకులు, ఆంధ్రా షుగర్స్ జేఎండీ అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థులను ఘన మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు నామా కొండబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం

- విశాఖ వాసికి అరుదైన గౌరవం!
- దేశ సేవలో ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు -- ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి -విశాఖపట్నం

దేశ సేవలో విశేష ప్రతిభ కనబరిచి, సమాజానికి ఆదర్శంగా నిలిచిన విశాఖకు చెందిన అకీరాకు అరుదైన గౌరవం లభించింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అకీరా సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. దేశానికి, సమాజానికి చేసిన విశిష్ట సేవలు, అంకితభావం, నిబద్ధతతో కూడిన కృషికి ఈ గుర్తింపు లభించినట్లు ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. దేశాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేసే ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశాఖ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

ప్రజాభూమి
పోలవరం
11
ఆదివారం 8 నవంబరు 2026

వి.ఆర్.పురం జడ్పీటీసీపై వైఎస్సార్‌సీపీ జెండా!

500 ఓట్ల మెజారిటీతో బంధం విజయలక్ష్మి ఘన విజయం.. ప్రత్యర్థులకు దీటైన పోటీ ఇచ్చి జడ్పీటీసీ పీఠం కైవసం





ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండల జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బంధం విజయలక్ష్మి ఘన విజయం సాధించారు. టీడీపీ, సీపీఎం అభ్యర్థులతో హోరాహోరీగా సాగిన పోటీలో 500 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేసి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గతంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం బంధం విజయలక్ష్మికి ఈ ఎన్నికల్లో ఎంతగానో కలిసివచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామస్థాయిలో ప్రజలతో ఉన్న పరిచయాలు, స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలతో నిరంతరం మమేకమయ్యే స్వభావం ఆమెకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎన్నికల ప్రచార సమయంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. మరోవైపు టీడీపీ, సీపీఎం అభ్యర్థులు సైతం గట్టి పోటీ ఇవ్వడంతో జడ్పీటీసీ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. మూడు పార్టీల మధ్య నెలకొన్న పోటీలో చివరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయలక్ష్మి 500 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం పార్టీ శ్రేణులకు సంతోషాన్ని కలిగించింది. గతంలో నిర్వహించిన సర్పంచ్, ఎంపీటీసీ బాధ్యతల ద్వారా సంపాదించుకున్న రాజకీయ అనుభవం, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ విజయానికి ప్రధాన బలంగా నిలిచాయని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు బంధం విజయలక్ష్మికి అభినందనలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించడం విజయానికి దోహదపడిందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని పార్టీ శ్రేణులు ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణిస్తున్నాయి. జడ్పీటీసీగా ఎన్నికైన బంధం విజయలక్ష్మి మండల అభివృద్ధికి, ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో నెలకొన్న రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.

రాజవొమ్మంగి మండలంలో టీడీపీ ప్రభంజనం.. 8 ఎంపీటీసీ స్థానాలు కైవసం

-గ్రామాల్లో విజయకేతనం.. అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు





ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

రాజవొమ్మంగి మండలంలో ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషికి ఫలితాల్లో గుర్తింపు లభించింది. గ్రామగ్రామాన సాగిన ప్రచారం, ఓటర్లను కలుసుకుంటూ నిర్వహించిన ఎన్నికల ప్రయత్నాలు విజయానికి దోహదపడ్డాయి. ఎనిమిది ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందడంతో మండలంలో పార్టీకి స్పష్టమైన ప్రాతినిధ్యం లభించింది. ఈ విజయంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. గెలుపొందిన అభ్యర్థులపై ఇప్పుడు మరింత బాధ్యత ఉంది. తమను ఆదరించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంది.

రంపచోడవరం జడ్పిటిసి గా జనసేన అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

పోలవరం జిల్లా ప్రధాన కేంద్రం రంపచోడవరం జడ్పిటిసి అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీ చేసిన కొర్ల రాజశేఖర్ రెడ్డి విజయం సాధించారు పార్టీ వైఎస్ఆర్‌కు చెందిన పండా రామకృష్ణపై సుమారు 600 ఓ ట్ల ఆదిక్యం సాధించారు కొర్ల రాజశేఖర్ రెడ్డికి 8784 ఓట్లు రాగా పండా రామకృష్ణకు 8,189 ఓట్లు నమోదయ్యాయి.

రాజవొమ్మంగి రెండు ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ విజయకేతనం

కోమలి దేవికి 500 ఓట్ల మెజారిటీ.. సుబ్బలక్ష్మికి 400 ఓట్ల ఆధిక్యం

కార్యకర్తల సమష్టి కృషి.. ఓటర్ల మద్దతుతో అభ్యర్థులకు విజయం



ప్రజా భూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

రాజవొమ్మంగి మండల కేంద్రంలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. రాజవొమ్మంగి-1 స్థానం నుంచి కాళ్లంకోటు కోమలి దేవి 500 ఓట్ల మెజారిటీతో, రాజవొమ్మంగి-2 స్థానం నుంచి జార్రా సుబ్బలక్ష్మి 400 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ విజయాల వెనుక అభ్యర్థుల ప్రచారంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి కీలకంగా నిలిచింది. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకోవడం, అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం వంటి కార్యక్రమాలతో కార్యకర్తలు ఎన్నికల బాధ్యతలను భుజాన వేసుకున్నారు. అభ్యర్థులకు అండగా నిలుస్తూ చివరి వరకు సాగించిన ప్రచారానికి ఓటర్ల మద్దతు తోడవడంతో రెండు స్థానాల్లోనూ విజయం లభించింది. ఈ ఫలితాలు అభ్యర్థులతో పాటు వారి కోసం క్షేత్రస్థాయిలో శ్రమించిన ప్రతి కార్యకర్తకు గుర్తుండిపోయే విజయంగా నిలిచాయి. అయితే ప్రజలు అందించిన ఈ ఆదరణను నిలబెట్టుకోవడం ఇప్పుడు విజేతల ముందున్న ప్రధాన బాధ్యత. గ్రామ సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఓటర్లు తమపై ఉంచిన నమ్మకానికి తగిన న్యాయం చేసినవారవుతారు. కార్యకర్తల కష్టం.. ప్రజల నమ్మకం.. ఈ రెండింటి కలయికతోనే ఈ విజయం సాధ్యమైంది.



మూడు ఎంపీటీసీ స్థానాల్లో వైసీపీ విజయం..

రాజవొమ్మంగిలో నిలిచిన పార్టీ ఉనికి

చెరుకుంపాలెం, దుసరిపాము, జడ్డంగిలో గెలుపు.. అభ్యర్థులు, కార్యకర్తల శ్రమకు దక్కిన ఫలితం



ప్రజా భూమి ప్రతినిధి-రాజవొమ్మంగి

రాజవొమ్మంగి మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన ప్రయత్నాలు, గ్రామస్థాయిలో సాగించిన ప్రచారం ఫలితాల్లో ప్రతిబింబించాయి. చెరుకుంపాలెం ఎంపీటీసీ స్థానం నుంచి కోటం దుర్గాదేవి, దుసరిపాము నుంచి మాగాపు లలిత కుమారి, జడ్డంగి నుంచి చినబోయిన నాగమణి విజయం సాధించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను కలవడం, తమ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించడం, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం వంటి బాధ్యతలను కార్యకర్తలు నిర్వర్తించారు. ఫలితాల అనంతరం మూడు స్థానాల్లో విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. మండలంలోని పది ఎంపీటీసీ స్థానాల్లో మూడు చోట్ల విజయాన్ని నమోదు చేసుకోవడం ద్వారా వైసీపీ తన ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకుంది. గెలిచిన అభ్యర్థుల ముందున్న బాధ్యత ఇప్పుడు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆయా గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే.

అడ్డతీగల మండలంలో కూటమి హవా

- ఒక జడ్పీటీసీ, ఏడు ఎంపీటీసీ స్థానాలు కైవసం
- నాలుగు ఎంపీటీసీలతో సరిపెట్టుకున్న వైఎస్సార్‌సీపీ



వైఎస్సార్‌సీపీకి నాలుగు ఎంపీటీసీలు

ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

అడ్డతీగల మండలంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి సత్తా చాటింది. మండలంలో కూటమి హవా కొనసాగగా, వైఎస్సార్‌సీపీ నాలుగు ఎంపీటీసీ స్థానాలకే పరిమితమైంది. కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి వంతల రాజేశ్వరి విజయం సాధించి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో పాటు ఏడు ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు.

కూటమి విజయపరంపర

అడ్డతీగల-2, ధాన్యంపాలెం, వీరవరం, వేటమామిడి, డి.రామవరం, తిమ్మాపురం, సోమన్నపాలెం ఎంపీటీసీ స్థానాలను కూటమి అభ్యర్థులు చేజిక్కించుకున్నారు. జడ్పీటీసీ స్థానంలోనూ కూటమి అభ్యర్థి వంతల రాజేశ్వరి విజయం సాధించడంతో మండలంలో కూటమి ఆధిపత్యం స్పష్టమైంది. మొత్తంగా అడ్డతీగల మండలంలో జడ్పీటీసీ స్థానంతో పాటు ఏడు ఎంపీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకోగా, వైఎస్సార్‌సీపీ నాలుగు ఎంపీటీసీ స్థానాలతో సరిపెట్టుకుంది. ఈ ఫలితాలు మండల రాజకీయాల్లో కూటమి బలాన్ని చాటుతున్నాయి.

రాజవొమ్మంగిలో మఠం విజయభాస్కర్ విజయఢంకా!

- 3,757 ఓట్ల భారీ మెజారిటీతో జడ్పీటీసీ పీఠం కైవసం
- 9,011 ఓట్లతో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యం



ప్రజా భూమి ప్రతినిధి-రాజవొమ్మంగి


రాజవొమ్మంగి జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థి మఠం విజయభాస్కర్ ఘన విజయాన్ని నమోదు చేసుకున్నారు. ప్రత్యర్థుల కంటే గణనీయమైన ఆధిక్యాన్ని సాధిస్తూ జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సమీప ప్రత్యర్థి సీపీఎం అభ్యర్థి లోత రామారావుపై 3,757 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం ఈ ఎన్నికల ఫలితంలో ప్రత్యేకంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో మఠం విజయభాస్కర్‌కు 9,011 ఓట్లు లభించగా, సీపీఎం అభ్యర్థి లోత రామారావుకు 5,254 ఓట్లు, వైసీపీ అభ్యర్థి కొంగర మురళీకృష్ణకు 5,072 ఓట్లు పోలయ్యాయి. మూడు పార్టీల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ విజయభాస్కర్‌కు వచ్చిన ఓట్ల ఆధిక్యం ఫలితంలో స్పష్టంగా కనిపించింది. ఈ విజయంతో రాజవొమ్మంగి జడ్పీటీసీ స్థానం కూటమి ఖాతాలో చేరింది. ఫలితాలు వెలువడటంతో టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విజయభాస్కర్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది!

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు విజయభాస్కర్‌కు ఒక పదవిని మాత్రమే కాదు.. ప్రాంత అభివృద్ధిపై మరింత బాధ్యతను కూడా అప్పగించింది. రాజవొమ్మంగి పరిధిలోని గ్రామాల రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన ఎలాంటి కృషి చేస్తారన్నది ఇప్పుడు ప్రజల్లో ఆసక్తిగా మారింది. ఓట్ల రూపంలో లభించిన మద్దతును అభివృద్ధి పనుల రూపంలో నిలబెట్టుకోవడం ఆయన ముందున్న ప్రధాన కర్తవ్యం.

వి.ఆర్.పురం ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ హవా!

ఏడు స్థానాల్లో మూడు వైసీపీ కైవసం.. రెండు స్థానాల్లో సీపీఎం జయకేతనం.. టీడీపీ, జనసేనకు చెరో స్థానం



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

వి.ఆర్.పురం మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యతను చాటుకుంది. మండలంలోని మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మూడు స్థానాలను కైవసం చేసుకోగా, సీపీఎం రెండు స్థానాల్లో విజయం సాధించింది. కూటమిలోని టీడీపీ, జనసేన పార్టీలు చెరో స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో మండలంలో ప్రధాన పార్టీల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొన్నప్పటికీ, అత్యధిక స్థానాలను సాధించి వైసీపీ మొదటి స్థానంలో నిలిచింది.

విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:

రేఖపల్లి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సోడే దినేష్ 212 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

వడ్డిగూడెం: టీడీపీ అభ్యర్థి గొంది చంద్రయ్య 600 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.

చినమట్టపల్లి: సీపీఎం అభ్యర్థి సున్నం రాజులు 96 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

ములకనపల్లి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొగ్గా సంకురమ్మ 305 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

రామవరం: సీపీఎం అభ్యర్థి కారం సుందరయ్య 225 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

జీడిగుప్ప: జనసేన అభ్యర్థి కనుగుల హేమలత 212 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

శ్రీరామగిరి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సోడే చిరంజీవి 48 ఓట్ల స్వల్ప మెజారిటీతో కూటమి అభ్యర్థిపై విజయం సాధించారు.

వైసీపీకి మూడు.. సీపీఎంకు రెండు!

మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాల ఫలితాలను పరిశీలిస్తే వైఎస్సార్‌సీపీ మూడు స్థానాలతో ప్రథమ స్థానంలో నిలవగా, సీపీఎం రెండు స్థానాలను గెలుచుకుని తన పట్టును నిరూపించుకుంది. టీడీపీ, జనసేన పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. ముఖ్యంగా వడ్డిగూడెంలో టీడీపీ అభ్యర్థి 600 ఓట్ల భారీ మెజారిటీ సాధించడం, ములకనపల్లిలో వైసీపీ అభ్యర్థి 305 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మరోవైపు శ్రీరామగిరిలో కేవలం 48 ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థి విజయం సాధించడం ఉత్కంఠకు తెరతీసింది. ఈ ఫలితాలతో వి.ఆర్.పురం మండల రాజకీయాల్లో పార్టీల బలాబలాలు మరోసారి స్పష్టమయ్యాయి. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సాగించిన ప్రచారం, అభ్యర్థుల ప్రజా సంబంధాలు, స్థానిక సమస్యలపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తంగా ఏడు ఎంపీటీసీ స్థానాల్లో మూడు స్థానాలను సాధించిన వైఎస్సార్‌సీపీ ఆధిక్యతను చాటుకోగా, సీపీఎం రెండు స్థానాలతో తన ఉనికిని బలంగా చాటుకుంది. టీడీపీ, జనసేనలు చెరో స్థానంతో ప్రాతినిధ్యం దక్కించుకున్నాయి.

- ఒక జడ్పీటీసీ, ఏడు ఎంపీటీసీ స్థానాలు కైవసం
- నాలుగు ఎంపీటీసీలతో సరిపెట్టుకున్న వైఎస్సార్‌సీపీ



అడ్డతీగల మండలంలో కూటమి హవా

ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

అడ్డతీగల మండలంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి సత్తా చాటింది. మండలంలో కూటమి హవా కొనసాగగా, వైఎస్సార్‌సీపీ నాలుగు ఎంపీటీసీ స్థానాలకే పరిమితమైంది. కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి వంతల రాజేశ్వరి విజయం సాధించి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో పాటు ఏడు ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు.

కూటమి విజయపరంపర

అడ్డతీగల-2, ధాన్యంపాలెం, వీరవరం, వేటమామిడి, డి.రామవరం, తిమ్మాపురం, సోమన్నపాలెం ఎంపీటీసీ స్థానాలను కూటమి అభ్యర్థులు చేజిక్కించుకున్నారు. జడ్పీటీసీ స్థానంలోనూ కూటమి అభ్యర్థి వంతల రాజేశ్వ రి విజయం సాధించడంతో మండలంలో కూటమి ఆధిపత్యం స్పష్టమైంది. మొత్తంగా అడ్డతీగల మండలంలో జడ్పీటీసీ స్థానంతో పాటు ఏడు ఎంపీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకోగా, వైఎస్సార్‌సీపీ నాలుగు ఎంపీటీసీ స్థానాలతో సరిపెట్టుకుంది. ఈ ఫలితాలు మండల రాజకీయాల్లో కూటమి బలాన్ని చాటుతున్నాయి.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, నవంబర్ 08, 2026

12

కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు

- పెనమలూరు, మొవ్వ, గుడివాడ కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్పీ
- విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి అప్రమత్తత,



సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఈరోజు కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటన లో భాగంగా పెనమలూరు, మొవ్వ, గుడివాడలోని కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ అక్కడ చేపట్టిన భద్రతా చర్యలు, పోలీస్ బందోబస్తు, కౌంటింగ్ కేంద్రాల వద్ద అమలు చేస్తున్న నిబంధనలు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమీక్షించారు.అనంతరం విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, విధుల నిర్వహణలో సమన్వయం, క్రమశిక్షణ పాటించాలని సూచించారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు.

భద్రతా చర్యలు లేని టపాసుల దుకాణాలు!

ముందస్తు భద్రతా చర్యలు నిర్లక్ష్యమా?



ప్రజా భూమి, కృష్ణాజిల్లా బ్యూరో: దీపావళి పండుగను పురస్కరించుకుని మచిలీపట్నం నగరంలోని మాచవరంలో అధికారులు లాటరీ పద్ధతిలో టపాసుల విక్రయ దుకాణాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ దుకాణాల వద్ద అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు భద్రతా చర్యలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేద నే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాల్సి ఉంది.ముఖ్యంగా ప్రతి దుకాణం వద్ద రెండు డ్రమ్ములు ఏర్పాటు చేసి, ఒకదానిలో ఇసుక, మరొకదానిలో నీటిని అందుబాటులో ఉంచాలి. అదేవిధంగా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక పరికరం (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్) తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. అయితే మాచవరంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల వద్ద ఈ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.దీపావళి సమయంలో టపాసుల కొనుగోళ్ల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, మహిళలు దుకాణాలకు వస్తుంటారు. ఇలాంటి రద్దీ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ అగ్నిప్రమాదానికి దారితీసే ప్రమాదం ఉంది. అగ్నిమాపక శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, ప్రతి దుకాణం వద్ద అవసరమైన భద్రతా పరికరాలు ఉన్నాయో లేదో తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాచవరంలోని టపాసుల విక్రయ కేంద్రాల వద్ద పూర్తిస్థాయి అగ్నిమాపక భద్రతా చర్యలు ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక కౌంటర్లలో ఏడు రకాల బియ్యం విక్రయాలు

కిలో రూ.47 నుంచి రూ.82 వరకు ధరలు..
ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యం..... డిఎస్ఓ



ప్రజా భూమి, కృష్ణా జిల్లా బ్యూరో : కృష్ణా జిల్లాలోని వివిధ టోకు, చిల్లర వర్తక దుకాణాల్లో నాణ్యమైన ఏడు రకాల బియ్యం విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా దుకాణాల యజమానులు ముందుకు రావడంతో ఈ విక్రయాలకు శ్రీకారం చుట్టారు. ఈ విషయాన్ని కృష్ణా జిల్లా పౌరసరఫరాల అధికారి టి శివరామప్రసాద్ వెల్లడించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని టోకు, చిల్లర వర్తక దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం విక్రయాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్యాకింగ్ చేసిన బియ్యాన్ని నిర్ణయించిన ధరలకు ప్రజలకు అందించాలని ప్రభుత్వం సూచించినట్లు పేర్కొ న్నారు. ధరలు పెంచడం, అధిక ధరలు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



బీపీటీ 3291 (సోనా) | ₹66 ||, బీపీటీ 5204 (సాంబ)| ₹66 ||, కేఎన్ఎం| ₹66 || , హెచ్ఎంటీ |₹76 ||, ఆర్ఎన్ఆర్ |₹76 ||, జైశ్రీరామ్ |₹82 ||, ఎంటీయూ కాటన్ వెరైటీ | ₹47 ||ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో విక్రయించడమే ఈ ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దుకాణదారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పౌరసరఫరాల శాఖ అధికారులు కోరారు.

దీపావళి వెలుగుల పండుగ కావాలి..

ప్రమాదాలకు నిలయంగా మారకూడదు

- ప్రజల ప్రాణ భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ
- పర్యావరణహిత మైన టపాసుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- ఒకే ప్రాంగణంలో 50కి మించి టపాసుల దుకాణాలకు అనుమతి లేదు
- ప్రతి దుకాణం మధ్య కనీసం 3 మీటర్ల ఖాళీ స్థలం తప్పనిసరి
- భద్రతా నిబంధనల అమలుపై రోజుకు రెండుసార్లు తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా జరుపుకునేలా టపాసుల దుకాణాల ఏర్పాట్లు, భద్రతా నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. టపాసుల విక్ర యాల కంటే ప్రజల ప్రాణ భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. విజయవాడ కలెక్ట రేట్‌లోని ఏవీఎన్ రెడ్డి సమావేశ మందిరంలో శనివారం రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో దీపావళి టపాసుల దుకా ణాల ఏర్పాట్లు, భద్రతా చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే ప్రాంగణంలో గరిష్టంగా 50 దుకాణాలకు మాత్రమే అనుమతి ఇవ్వాలని, ప్రతి దుకాణం మధ్య కనీసం మూడు మీటర్ల ఖాళీ స్థలం ఉండేలా చూడాలన్నారు. దుకా ణాలను 'U' ఆకారంలో ఏర్పాటు చేయాలని, నివాస ప్రాంతాలు, అధిక జనసంచారం ఉండే ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నినిరోధక నిర్మాణ సామగ్రితో షెడ్లు నిర్మించాలని, నాణ్యమైన విద్యుత్ వైరింగ్ ఏర్పాటు చేయాలని, దుకాణాల వద్ద దీపాలు, లాంతర్లు ఉపయోగించరాదని, టపాసుల డెమో లేదా టెస్ట్ నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం వద్ద నీరు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక యంత్రాలు అందు బాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో 30 సెకన్లలోపు స్పందించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. సమీపంలో అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉండాలని, దుకాణాలకు కనీసం 50 మీటర్ల దూరంలో పటాకులు కాల్చే ప్రత్యేక ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. టపాసుల విక్రయ ప్రాంగణాల్లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాల న్నారు. ప్రతి 10 నిమిషాలకు మైక్ ద్వారా భద్రతా సూచనలు ప్రసారం చేయాలని, టపాసులు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి తెలుగు, ఆంగ్ల భాషల్లో భద్రతా జాగ్రత్తల కరపత్రాలు అందించాలని ఆదేశించారు. అనుమతించిన పరిమితికి మించి టపాసుల నిల్వలు ఉంచరాదని, దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అర్డీవోలు, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దుకాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాపారులకు అనుమతుల జారీలో ఇబ్బందులు లేకుండా ఆర్డీవో కార్యాలయాల్లో సింగిల్ విండో విధానాన్ని అమలు చేసి, జీఎస్టీ, పోలీస్, అగ్నిమాపక శాఖలకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు పర్యావరణహితమైన టపాసులను వినియోగించాలని కలెక్టర్ కోరారు. అధిక శబ్దాలు వచ్చే టపాసుల వల్ల వృద్ధులు, హృద్రోగులు, చిన్నపిల్లలు, పక్షులు, జంతువులకు ఇబ్బందులు కలుగుతాయని, శబ్ద కాలుష్యానికి బదులుగా కాంతులు విరజిమ్మే టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీపావళిని ప్రమాదర హితంగా జరుపుకునేందుకు ప్రజలు, వ్యాపారులు బాధ్యతగా వ్యవహరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, డీసీపీ అడ్మిన్ కేజీవి సరిత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.వి శంకరరావు, వివిసి అడిషనల్ కమిషనర్ ఏ.రవీందర్ రావు, వివిసి డివిజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు, ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

పద్మావతి మహిళా హిందూ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి): యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నశా ముక్త్ యువ – వికసిత్ యువ, ఈగల్ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా హిందూ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, యువతపై వాటి ప్రభావం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు.సమాచారం అందిస్తే వివరాలు గోప్యంఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించేందుకు చేపడుతున్న చర్యలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఈగల్‌కు తెలియజేసేందుకు 1972 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతారని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, అక్రమ కార్యకలాపాలపై మౌనం వీడి సమాజ భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈగల్ ఆంధ్రప్రదేశ్ అధికారిక సోషల్ మీడియా ప్రచారంపై అవగాహన కల్పించి, విద్యార్థులను అందులో భాగస్వాములను చేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, తాము మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతోపాటు ఇతరులను కూడా వాటికి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. అన్నపూర్ణ, మచిలీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. లోకేశ్వరి, ఎన్ఎంబీఏ కోఆర్డినేటర్, ఈగల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు.

కృష్ణా జిల్లాలో ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు విడుదల

అభ్యంతరాలు ఉంటే నవంబర్ 9లోగా సమర్పించాలి – జిల్లా విద్యాశాఖాధికారి

ప్రజాభూమి రీజనల్ రిపోర్టర్ మచిలీపట్నం :

జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు – 2025 నేపథ్యంలో నూతన జిల్లాలకు ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో భాగంగా కృష్ణా జిల్లాకు సంబంధించిన వివిధ కేడర్ల సీనియారిటీ జాబితాలను జిల్లా విద్యాశాఖ విడుదల చేసింది.మండల విద్యాశాఖాధికారులు–1, మండల విద్యాశాఖాధికారులు–2, ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ యాజమాన్యాలకు చెందిన గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయులు, డైట్ సీనియర్ అధ్యాపకుల సీనియారిటీ జాబితాలను deoksn.weebly.com* వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.సదరు జాబితాల్లో తమ వివరాలు, సీనియారిటీ క్రమం తదితర అంశాలను సంబంధిత ఉద్యోగులు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాల్లో ఏవైనా తప్పులు, పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే తగిన ఆధారాలతో అప్పీళ్లు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని పూర్వ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేయవచ్చు.ఈ నెల 9వ తేదీ, సోమవారం మధ్యాహ్నం 12 గంటలలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో సంబంధిత అప్పీళ్లను సమర్పించాల్సి ఉంటుంది.గడువు ముగిసిన అనంతరం అందే అప్పీళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని జిల్లా విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు. అందువల్ల అర్హులైన ఉపాధ్యాయులందరూ నిర్దేశిత గడువులోగా తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. సీనియారిటీ జాబితాల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా, తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో అప్పీళ్లు సమర్పించాలని అధికారులు కోరుతున్నారు. ఉపాధ్యాయులందరూ ఈ సమాచారాన్ని గమనించి గడువులోగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, ఉమ్మడి కృష్ణా జిల్లా వారు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులో తమ గళాన్ని వినిపించే అవకాశం

- వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీలు 18–25 సంవత్సరాల యువతకు ఆహ్వానం
- రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖాముఖి అవకాశం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, జాతీయ సమగ్రత పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ – 2027 (జాతీయ యువజనోత్సవం) లో భాగంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ – జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు.ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడలోని PSCMR కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో 2026, నవంబర్ 10వ తేదీన ఉదయం 9.00 గంటల నుంచి ఈ పోటీలు నిర్వహించబడతాయి.

ఈ పోటీలకు "ఒకే దేశం – ఒకే ఎన్నికలు (One Nation, One Election)" అనే అంశాన్ని కేటాయిం చారు. ఈ అంశంపై యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలు, విశ్లేషణాత్మక దృక్పథాన్ని సభా వేదికపై వ్యక్తపరిచే అవకాశం కల్పించనున్నారు.ఈ పోటీలకు సంబంధించిన గోడపత్రికలను ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా అధికారులతో కలిసి శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య చర్చల్లో భాగస్వా ములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

పోటీలకు అర్హతలు మరియు ముఖ్య సూచనలు:

1. 18 నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులు.2. పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలి.3. నవంబర్ 10వ తేదీన ఉదయం 09.00 గంటలకల్లా PSCMR కాలేజ్ ప్రాంగణానికి చేరుకోవాలి.4. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలు తదుపరి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారు.5. రాష్ట్ర స్థాయిలో అర్హత సాధించిన యువతకు జాతీయ స్థాయిలో జరిగే వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలుసుకుని, ముఖాముఖి సంభాషించే అరుదైన అవకాశం కూడా లభించవచ్చు.దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, విధాన నిర్ణయాల్లో యువత భాగస్వామ్యం వంటి అంశాలపై తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు ఒక గొప్ప వేదికగా నిలవనున్నాయి.

కావున ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలోని 18–25 సంవత్సరాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని MY Bharat – NTR జిల్లా కార్యాలయం విజ్ఞప్తి చేస్తోంది.మరిన్ని వివరాలకు సంప్రదించండి: 9640488813

సాలెంపాలెం ఎంపీటీసీగా బొమ్మిడి శివ నాగ బిందు విజయం

విజేతను సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

కోడూరు, (ప్రజాభూమి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కోడూరు మండలం సాలెంపాలెం ఎంపీటీసీ స్థానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మిడి శివ నాగ బిందు విజయం సాధించి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతను అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులకు సింహాద్రి రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. బొమ్మిడి శివ నాగ బిందు విజయంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.





ఎడ్లలంక ఎంపీటీసీగా బండెల రాముడు ఘనవిజయం

విజేతను సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

అవనిగడ్డ, (ప్రజాభూమి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో అవనిగడ్డ మండలం ఎడ్లలంక ఎంపీటీసీ స్థానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండెల రాముడు కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన ఆయనను అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సంద ర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ.. బండెల రాముడు విజయానికి కృషి చేసిన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోవ గోవర్ధన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని నూతన ఎంపీటీసీ సభ్యుడు బండెల రాముడికి అభినందనలు తెలిపారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 8 నవంబర్ 2026

కృష్ణా యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు

- పారదర్శకంగా, నిబంధనల మేరకు కౌంటింగ్ నిర్వహణపై పర్యవేక్షణ

మచిలీపట్నం, నవంబరు 7 (ప్రజాభూమి ప్రతినిధి):
కృష్ణా జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా శనివారం మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు వి. అభిషేక్ సందర్శించి, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. కృష్ణా యూనివర్సిటీలో కొనసాగుతున్న మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని మచిలీపట్నం ఉత్తర, దక్షిణ మండలాలతో పాటు పెడన నియోజకవర్గ పరిధిలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపును ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రంలోని వివిధ టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు జరుగుతున్న తీరును, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పర్యటనలో బందరు ఆర్డీవో కే. సాంబశివరావు, బందరు డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, తహసీల్దార్ హరనాథ్‌తో పాటు పలువురు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.





కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు

- ఇబ్రహీంపట్నం మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు కేంద్రం సందర్శన
- కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్ష
- పారదర్శకంగా, నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు చేపట్టాలని వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ సూచన

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇబ్రహీంపట్నం మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి. విజయకుమార్ శనివారం సందర్శించి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు నిర్వహణ, కౌంటింగ్ సిబ్బంది విధులు, కేంద్రంలో కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి ఓటును జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు.

శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథక విరాళం



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో నిరంతరం కొనసాగే అన్నప్రసాద వితరణ పథకానికి (అన్నదానం ట్రస్ట్) శనివారం ఉదయం భక్తులు విరాళాన్ని అందజేశారు. విజయవాడ అయోధ్యానగర్‌కు చెందిన శనగపల్లి ధాన్య రత్న మాధురి శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన ట్రస్ట్ కొరకు రూ. 1,01,116/- (అక్షరాలా ఒక లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) మొత్తాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అయోధ్యానగర్ బ్రాంచ్) చెక్కు రూపంలో దేవస్థానంలో అందజేశారు. అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందించిన దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు కల్పించి, అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేసి, ఏఈవో రమేష్ బాబు చిత్రపటం అందజేశారు.

మోపిదేవి జడ్పిటిసిగా మురాల సీతమ్మ ఘనవిజయం



ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ
మోపిదేవి మండలం జడ్పిటిసిగా జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన మురాల సీతమ్మ 5588 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన సీనియర్ నాయకులు మురాల సుబ్బారావు సతీమణి సీతమ్మ జడ్పిటిసి అభ్యర్థిగా విజయం సాధించారు. ఘన విజయం సాధించిన ముతాల సీతమ్మ ను కూటమీ పార్టీల శ్రేణులు పూలమాలలు, దుశ్శాలువ తో సత్కరించారు. పార్టీ శ్రేణులు ఆనందంతో టపాసులు స్వీట్లు పంచి ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.

కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన ధర్మపత్ని మరియు మాతృమూర్తితో కలిసి ఆలయానికి చేరుకోగా, ఆలయ అధికారులు, ఈఓ మరియు అర్చకులు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని బహూకరించారు.



81వ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన పరుచూరి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, 81వ డివిజన్ లో జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పందిరి వాసు సతీమణి పందిరి నాగమణి అత్యధిక మెజారిటీతో కార్పొరేటర్ గా గెలిపించినందుకు డివిజన్ కమిటీ, పార్టీ సభ్యులతో కలిసి గడప గడపకి వెళ్లి 81వ డివిజన్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, 81వ డివిజన్ పరిశీలకులు పరుచూరి ప్రసాద్ గారు మాట్లాడుతూ, "81వ డివిజన్ ప్రజలు మాపై పెట్టిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటాం. మీకు ఏ అవసరం వచ్చినా పిలిస్తే పలికే నాయకులుగా బొండాఉమామహేశ్వరరావు పందిరి వాసు కార్పొరేటర్ నాగమణి డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్ జలకం రాజా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు" అని తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

81వ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన పరుచూరి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, 81వ డివిజన్ లో జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పందిరి వాసు సతీమణి పందిరి నాగమణి అత్యధిక మెజారిటీతో కార్పొరేటర్ గా గెలిపించినందుకు డివిజన్ కమిటీ, పార్టీ సభ్యులతో కలిసి గడప గడపకి వెళ్లి 81వ డివిజన్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, 81వ డివిజన్ పరిశీలకులు పరుచూరి ప్రసాద్ గారు మాట్లాడుతూ, "81వ డివిజన్ ప్రజలు మాపై పెట్టిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటాం. మీకు ఏ అవసరం వచ్చినా పిలిస్తే పలికే నాయకులుగా బొండాఉమామహేశ్వరరావు పందిరి వాసు కార్పొరేటర్ నాగమణి డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్ జలకం రాజా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు" అని తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



అవనిగడ్డ జెడ్పీటీసీగా టీడీపీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి ఘన విజయం

- 10,997 ఓట్ల భారీ మెజారిటీతో విజయం

ప్రజా భూమి ప్రతినిధి - అవనిగడ్డ
అవనిగడ్డ మండల జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి అఖండ విజయం సాధించారు. ప్రత్యర్థులపై 10,997 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం నమోదు చేసి అవనిగడ్డ జెడ్పీటీసీగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిక ఫలితాల ప్రకారం విక్కుర్తి జయలక్ష్మికి 15,892 ఓట్లు రాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చింతలపూడి శ్రీలక్ష్మికి 4,895 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థిని అందె నాగమణికి 175 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థిని గొరుముచ్చు సైలజకు 170 ఓట్లు లభించాయి. 10,997 ఓట్ల స్పష్టమైన ఆధిక్యంతో జయలక్ష్మి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఘన విజయం అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ విజయంతో విక్కుర్తి జయలక్ష్మికి పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.



మంగళాపురం ఎంపీటీసీ డొక్కు నాగేశ్వరరావుకు సింహాద్రి రమేష్ బాబు అభినందనలు

చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక సంస్థల ఎన్నికల్లో చల్లపల్లి మండలం మంగళాపురం సెగ్మెంట్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా విజయం సాధించిన డొక్కు నాగేశ్వరరావును అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా డొక్కు నాగేశ్వరరావును పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఆయన విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులకు సింహాద్రి రమేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు.



నార్పలలో వైఎస్సార్‌సీపీ విజయోత్సాహం.. అభినందనల వెల్లువ!

- ఎంపీపీ స్వాతి లతా రెడ్డి, జడ్పీటీసీ శివానందరెడ్డికి ఘన స్వాగతం
- నార్పల సత్యనారాయణరెడ్డి నాయకత్వంలో ఎన్నికల ప్రచారం.. ఫలితాలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

ప్రజా భూమి నార్పల
నార్పల మండలంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో విజయోత్సాహం వెల్లివిరిసింది. నార్పల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి నేపథ్యంలో వెలువడిన ఫలితాలు పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపాయి. ఈ సందర్భంగా నార్పల మండలానికి కాబోయే ఎంపీపీ స్వాతి లతా రెడ్డి, జడ్పీటీసీగా ఎన్నికైన బి. శివానందరెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం స్వాతి లతా రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. తన విజయానికి సహకరించిన ఓటర్లకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల ప్రచార సమయంలో నార్పల సత్యనారాయణరెడ్డి మండలవ్యాప్తంగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రచార కార్యక్రమాలను ముందుకు నడిపించారు. గ్రామగ్రామాన నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుసుకుంటూ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఫలితాల అనంతరం పార్టీ శ్రేణులు ఒకచోట చేరి తమ సంతోషాన్ని పంచుకున్నారు. స్వాతి లతా రెడ్డి, శివానందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అవనిగడ్డ 6వ సెగ్మెంట్ ఎంపీటీసీగా

గాజుల జయ గోపాల్ విజయం

- విజేతను సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు




అవనిగడ్డ, నవంబరు 7 (ప్రజాభూమి ప్రతినిధి):
స్థానిక సంస్థల ఎన్నికల్లో అవనిగడ్డ మండలం అవనిగడ్డ 6వ సెగ్మెంట్ ఎంపీటీసీ స్థానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాజుల జయ గోపాల్ (గోపి) విజయం సాధించి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతను అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులకు సింహాద్రి రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. గాజుల జయ గోపాల్ విజయంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

నాగాయలంక జడ్పీటీసీగా

భోగాది రమాదేవి ఘనవిజయం!

- 3,900 ఓట్ల భారీ మెజార్టీతో విజయదుందుభి

నాగాయలంక, నవంబరు 7 (ప్రజాభూమి ప్రతినిధి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగాయలంక మండల జడ్పీటీసీ స్థానాన్ని బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థి భోగాది రమాదేవి కైవసం చేసుకున్నారు. ప్రత్యర్థులపై 3,900 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించి తన ఆధిక్యాన్ని చాటుకున్నారు. ఈ విజయంతో కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. తన విజయానికి సహకరించిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తనకు ఓటు వేసిన ప్రజలకు భోగాది రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. నాగాయలంక మండలంలో 3,900 ఓట్ల భారీ మెజార్టీతో ఆమె విజయం సాధించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విజయం నేపథ్యంలో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటూ రమాదేవికి అభినందనలు తెలిపారు.



రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

- మహిళ ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలి

గుడివాడ, నవంబరు 7 (ప్రజాభూమి ప్రతినిధి):
రైలు ఢీకొనడంతో గుర్తుతెలియని ఓ మహిళ మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. నవంబరు 7వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు గుడివాడ జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. మృతురాలిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. మహిళకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు, ఫొటోలో ఉన్న మహిళను గుర్తించిన వారు లేదా ఆమె కుటుంబ సభ్యులు, బంధువుల ఆచూకీ తెలిసిన వారు వెంటనే మచిలీపట్నం ఆర్పీఓపీ లేదా గుడివాడ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
- జీఆర్పీ ఎస్ఐ: 9247585713
- ఆర్పీ హెడ్ కానిస్టేబుల్: 7013507295 మహిళ వివరాలను గుర్తించడంలో ప్రజలు సహకరించి, తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని గుడివాడ జీఆర్పీ ఎస్ఐ కోరారు.

